# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 05, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -04 - మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## భారత్ తో మాట్లాడండి.. సౌదీని అడుక్కుంటున్న పాకిస్థాన్



పాక్ ప్రధాని ప్రతీకార దాడులకు పాల్పడతామని భారత్ హెచ్చరించడంతో గడగడలాడుతున్న పాకిస్థాన్ దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్ ఈసారి కూడా ఉగ్రవాదులను ఉసిగొల్పిందని భారత్ భావిస్తూ తీవ్ర హెచ్చరికలు

2లో

## మోదీ అమరావతికి మట్టి, సున్నమే ఇచ్చారు

- మోదీ తీరు చూస్తే చిప్పబుడ్డి తుస్సుమంది అనక తప్పదు: షర్మిల



- విభజన హామీలపై ప్రధాని స్పష్టత ఇవ్వలేదని అసంతృప్తి
- కేంద్రం నిధులు తేలేని చంద్రబాబు ప్రజలపై అప్పుల భారం మోపుతున్నారని విమర్శ

## అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతం.. సీఎం చంద్రబాబు ధన్యవాదాలు



రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు,

# చంద్రబాబూ.. రైతుల గోడు వినిపించడం లేదా?

## అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు

జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు

రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? అని ప్రశ్నించారు



తాడేపల్లి: ఏపీలో రైతుల ఆందోళనలపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? అని ప్రశ్నించారు. జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'చంద్రబాబు.. కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, మిగతా.. 2లో



2లో

## అలాంటి నిర్మాణాలను పేల్చేస్తామంటూ పాక్ రక్షణ మంత్రి హెచ్చరిక... తీవ్రంగా స్పందించిన బీజేపీ

- సింధు జలాల మళ్లింపును తమపై దాడిగానే పరిగణిస్తామన్న పాక్ మంత్రి ఆసిఫ్
- భారత్ నిర్మాణాలు చేపడితే ధ్వంసం చేస్తామని హెచ్చరిక
- పాక్ బెదిరింపులు వారి భయానికి నిదర్శనమన్న బీజేపీ నేత షానవాజ్
- పహల్గామ్ దాడి తర్వాత సింధు ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్



## అంగోలా అధ్యక్షుడితో ఢిల్లీలో ప్రధాని మోదీ భేటీ

- పహల్గామ్ దాడి.. ఉగ్రవాదంపై మోదీ మరోసారి కీలక వ్యాఖ్యలు
- సంయుక్త మీడియా సమావేశంలో పహల్గామ్ దాడి ప్రస్తావన
- ఉగ్రవాదంపై నిర్ణయాత్మక చర్యలకు కట్టుబడి ఉన్నామని వెల్లడి
- భారత్ పోరాటానికి అంగోలా మద్దతుకు కృతజ్ఞతలు
- ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ప్రమాదమని ఉద్ఘాటన

## తుది దశకు మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లు

ప్రపంచ సుందరి పోటీలకు భాగ్యనగరం సంసిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మక పోటీలను నిర్వహించే అవకాశాన్ని చేజిక్కించుకున్న హైదరాబాద్‌లో సుమారు మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందాలభామలు సందడి చేయనున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా వేదికల్లో చేపట్టిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఈ నెల 8లోపు పోటీల్లో పాల్గొంటున్న వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్ చేరుకోనున్నారు.




**హైదరాబాద్‌కు చేరుకున్న మిస్‌వరల్డ్ ఛైర్‌పర్సన్**

**17న రామోజీ ఫిల్మ్‌సిటీకి సుందరీమణులు**

హైదరాబాద్: ప్రపంచ సుందరి పోటీలకు భాగ్యనగరం సంసిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మక పోటీలను నిర్వహించే అవకాశాన్ని చేజిక్కించుకున్న హైదరాబాద్‌లో సుమారు మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందాలభామలు సందడి చేయనున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా వేదికల్లో చేపట్టిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఈ నెల 8లోపు పోటీల్లో పాల్గొంటున్న వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ నెల 10న గచ్చిబౌలి స్టేడియంలో పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న ఫైనల్ జరగనుంది. 120 దేశాల సుందరీమణులు రెండు బృందాలుగా వేర్వేరు కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు. మిగతా.. 2లో

## కేసీఆర్ పాలనలో స్కాములపై కఠిన చర్యలు తప్పవు.. గొర్రెల స్కామ్‌పై సీతక్క ధ్వజం..

తెలంగాణలో అవినీతి దోపిడి చేసినవారిపై ఉక్కుపాదం మోపాలి

పేదల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసిన వారిని

ముక్కుపిండి తిరిగి ఆ డబ్బులు రికవరీ చేస్తాం



2లో

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి

- తప్పు జరిగితే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వొద్దని ఇంజనీర్లకు మంత్రి సూచన
- చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదని హెచ్చరిక
- ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం కింద పేదలకు మాత్రమే లబ్ధి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు, తప్పులకు తావు ఉండొద్దని ఇంజనీర్లకు సూచించారు. ఆ బాధ్యతను ఇంజనీర్లపైనే పెడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు మిగతా.. 2లో

## హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు!



- మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైంది
- గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం
- తెలంగాణ 33 జిల్లాల్లో 32 జిల్లాల నుంచి జాతీయ రహదారులు వెళ్తున్నాయి
- వాజ్‌పేయీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని తీసుకొచ్చింది

# కులగణన అంశంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచింది

## మమ్మల్ని చూసే కేంద్రం ముందుకు వచ్చిందన్న సీఎం రేవంత్

- పూర్తి పారదర్శకతతో నిర్వహించాం
- జాతీయ కులగణనలో తెలంగాణ విధానాన్ని అనుసరించాలని సీడబ్ల్యూసీ తీర్మానం



హైదరాబాద్: తెలంగాణలో కులగణన జరిగిన తీరును సీడబ్ల్యూసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. కచ్చితత్వంతో, పూర్తి పారదర్శకంగా కులగణన నిర్వహించామని తెలిపారు. 'బీసీల జనాభా గతం కన్నా 6 శాతం మేర పెరిగింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని పార్లమెంట్ ఆమోదానికి పంపించాం. విద్య, ఉద్యోగం, ఉపాధి, నిధుల కేటాయింపుల్లో ఓబీసీ, ఆదివాసీ, దళితులు, మైనార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఇకపై ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి. కులగణనతో ఆయా వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మేము విశ్వసిస్తున్నాం. మమ్మల్ని చూసే కేంద్రం కూడా కులగణన చేసేందుకు ముందుకొచ్చింది. దీనిపై రాష్ట్రంలోని నిమ్న వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి..'అని సీఎం తెలిపారు. రేవంత్, దామోదరకు అభినందనలు కులగణన ప్రక్రియలో చేసిన శ్రమ, అమలులో చూపిన చొరవపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదరలను సీడబ్ల్యూసీ కీలక నేతలు అభినందించారు. దేశంలో త్వరలో చేపట్టనున్న జనగణనలో కులగణనను చేర్చాలన్న కేంద్ర నిర్ణయం వెనుక కాంగ్రెస్ పార్టీ అద్వితీయ పోరాటం ఉందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) పేర్కొంది. ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తన భారత్ జోడో పాదయాత్ర సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి చూపించిందని, దేశానికే మార్గదర్శిగా నిలిచిందని కొనియాడింది. తెలంగాణలో అన్ని వర్గాల నుంచి సమాచారం సేకరించి పారదర్శకంగా నిర్వహించిన కులగణన నమూనానే కేంద్రం అనుసరించాలని తీర్మానించింది. మిగతా.. 2లో



2లో

## కేదార్‌నాథ్ ఆలయానికి తొలిరోజు పోటెత్తిన భక్తులు.. 30వేల మందికి పైగా భక్తుల దర్శనం

శుక్రవారం ఉదయం తెరచుకున్న కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు

గురువారం ఒక్కరోజే రికార్డుస్థాయిలో 30 వేల మందికిపైగా భక్తుల దర్శనం

ఇందులో 19,196 మంది పురుషులు.. 10,597 మంది మహిళలు..




ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం

## పాకిస్థాన్ నుంచి చేసుకునే ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై తక్షణమే నిషేధం భారత వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటన

# తుది దశకు మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లు

## మిస్‌వరల్డ్ పోటీలకు పకడ్బందీ భద్రత: డీజీపీ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్‌వరల్డ్ పోటీలకు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయాలని డీజీపీ డా.జితేందర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ.. మిస్‌వరల్డ్ పోటీలకు దాదాపు 120 దేశాల నుంచి పోటీదారులు రానున్నారని, ఇప్పటివరకు 116 దేశాల పోటీదారుల నుంచి సమాచారం వచ్చిందని, శుక్రవారం నుంచే అతిథుల రాక ఆరంభమైందని తెలిపారు. ఈ నెల 10న మిస్ వరల్డ్ ప్రారంభ కార్యక్రమం గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతుందన్నారు. మిస్‌వరల్డ్ షెడ్యూల్‌లో భాగంగా పోటీదారులు రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలను సందర్శిస్తారని, ఆయా ప్రాంతాల్లో తగిన భద్రత కల్పించాలని ఆదేశించారు. సమీక్షలో అదనపు డీజీపీలు మహేశ్ భగవత్, నాగిరెడ్డి, మిస్‌వరల్డ్ పోటీలకు పోలీస్‌శాఖ తరఫున నోడల్ ఆఫీసర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి

కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ, ఛైర్‌పర్సన్ జూలియో ఈవెలిన్ మోర్లీ శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు ఆమెకు సంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. పోటీలకు జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించనున్నారు.

సాయంత్రం వేళల్లోనే అధిక కార్యక్రమాలు..

వేసవి తీవ్రత, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాల నిర్వహణ సమయాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు రాష్ట్ర పర్యాటకశాఖ అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంటల తర్వాతే అత్యధిక కార్యక్రమాలు ఉన్నాయి. ఇండోర్ కార్యక్రమాలు మాత్రం మూడు రోజులపాటు ఉదయం జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ, మిస్ వరల్డ్ లిమిటెడ్ సంయుక్తంగా వీటిని నిర్వహిస్తున్నాయి. 120 దేశాల సుందరీమణులు ఈ నెల 17న సాయంత్రం రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శిస్తారు. నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనం ప్రాజెక్టు, రామప్ప దేవాలయం, వరంగల్ వేయి స్తంభాలగుడి, ఓరుగల్లు కోట, యాదాద్రి ఆలయం, పోచంపల్లి, పిల్లలమర్రిని సందర్శించనున్నారు. మిగిలిన కార్యక్రమాలకు హైదరాబాద్‌లోని చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్, గచ్చిబౌలి స్టేడియం, హైటెక్స్, శిల్పారామం, శిల్పకళావేదిక ఇతర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు.

### ప్రధాన కార్యక్రమాల షెడ్యూల్

మే 10: తెలంగాణ జానపద, గిరిజన నృత్యాలతో అట్టహాసంగా పోటీలు ప్రారంభం,12: నాగార్జునసాగర్... బుద్ధవనం ప్రాజెక్టు సందర్శన,13: చార్మినార్ లాడ్‌బజార్‌లో హెరిటేజ్ వాక్. అదే రోజు చౌమొహల్లా ప్యాలెస్‌లో మ్యూజికల్ కాన్సర్ట్, వెల్‌కం డిన్నర్,14: ఒక బృందం వరంగల్ వేయిస్తంభాలగుడి, వరంగల్ కోట సందర్శన. మరో బృందం రామప్ప ఆలయ సందర్శన. 15: ఒక బృందం యాదాద్రి ఆలయ సందర్శన. రెండో బృందం పోచంపల్లి సందర్శన, 16: ఒక బృందం మెడికల్ టూరిజంలో భాగంగా ఏఐజీ ఆసుపత్రి సందర్శన. మరో బృందం మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి, ఎకోటూరిజం పార్కు సందర్శన, 17: ఉదయం ప్రపంచసుందరి పోటీదారులకు స్పోర్ట్స్ ఫైనల్ , సుందరీమణుల రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన, 18: తెలంగాణ సచివాలయం సందర్శన, తెలంగాణ ప్రగతిపథంపై కార్యక్రమం ్య తెలంగాణ పోలీసు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సందర్శన– తెలంగాణలో పర్యాటకుల భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యం, కార్యక్రమాల వివరణ , 20, 21: టీహబ్ సందర్శన, ఖండాలవారీగా ఎంపిక ప్రక్రియ, 21: ఒక బృందం ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ను తిలకిస్తుంది. మరో బృందం శిల్పారామంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వర్క్‌షాపులో పాల్గొంటుంది.,22: మిస్‌వరల్డ్ టాలెంట్ ఫైనల్, 23: మిస్‌వరల్డ్ హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్, 26: హైటెక్స్ వేదికగా బ్యూటీ విత్ పర్పస్, గాలా డిన్నర్, 31: హైటెక్స్ వేదికగా మిస్‌వరల్డ్ ఫైనల్ పోటీ, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, మిస్ వరల్డ్ విజేత రాజ్‌భవన్‌లో గవర్నర్, సీఎంని కలుస్తారు. రాజ్‌భవన్‌లో హై టీ.

# చంద్రబాబూ.. రైతుల గోడు వినిపించడం లేదా?

మొదటి పేజి తరువాయి



కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా? మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా?. ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# పాక్‌కు మరో షాక్.. ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం

దిల్లీ: పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్–పాకిస్థాన్) మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న న్యూదిల్లీ తాజాగా మరో గట్టి షాకిచ్చింది. ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధించింది. ఈమేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. "పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి" అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

పాక్‌పై భారత్ దాడి చేస్తే ఈశాన్య రాష్ట్రాలను బంగ్లాదేశ్ ఆక్రమించాలి

దిగుమతుల విలువ తక్కువే..

భారత్–పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ–వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. గణాంకాల పరంగా చూస్తే కూడా.. ఈ దిగుమతుల విలువ చాలా తక్కువే. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి పాక్‌కు 447.65 మిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి కాగా.. అక్కడినుంచి కేవలం 0.42 మిలియన్ డాలర్ల ఉత్పత్తులను మాత్రమే దిగుమతి చేసుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా భారత్ జరుపుతున్న వాణిజ్యంలో ఇది కేవలం 0.1శాతం మాత్రమే.

పాక్‌లో ఆ రంగాలపై ప్రభావం..

విలువ పరంగా ఈ వాణిజ్యం స్వల్పమే అయినప్పటికీ.. పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది.

### పాక్ ఓడలు రావొద్దు..

మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. అటు భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

# నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి

మొదటి పేజి తరువాయి

అదేవిధంగా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయితే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యాక్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాక్ లో 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం న్యాక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి ఆర్డర్ కాపీలను అందజేశారు. గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదేనని చెప్పారు. 'తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. ఎవరైనా సరే దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలనేది ప్రభుత్వ సంకల్పం. ఇందులో మరో మాట లేదు. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదు" అని పొంగులేటి ఇంజనీర్లకు స్పష్టం చేశారు.

## భారత్ తో మాట్లాడండి.. సౌదీని అడుక్కుంటున్న పాకిస్థాన్

ఢిల్లీ: పాక్ ప్రధాని ప్రతీకార దాడులకు పాల్పడతామని భారత్ హెచ్చరించడంతో గడగడలాడుతున్న పాకిస్థాన్... సౌదీ ప్రభుత్వ సహకారా న్ని కోరింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నివారించడానికి భారత్ మాట్లాడాలని పాకి స్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శుక్రవారం సౌదీ ప్రభుత్వాన్ని కోరారు. పాక్ వైఖరిని వివరించి సహాయం కోరుతూ ప్రభుత్వం తరపున చైనా, సౌదీ అరేబియా, ఇరాన్, ఈజిప్ట్ సహా వివిధ దేశాలకు అధికారుల బృందాలను పంపారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ లోని సౌదీ అరేబియా దౌత్య వేత్తకు వివరించారు. దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచిపోషి స్తున్న పాకిస్తాన్ ఈసారి కూడా ఉగ్రవాదులను ఉసిగొల్పిందని భారత్ భావిస్తూ తీవ్ర హెచ్చరికలు చేసింది. భూమిపై ఏ మూల ఉన్నా వెతికి శిక్షిస్తామని, ఉగ్రవాదులతోపాటు, వారి వెనుక ఉన్న వారినీ వదిలిపెట్టేది లేదని ప్రతినబూనింది. భారత్ ను నేరుగా ఏమీ చేయలేక కుతకుతలాడుతున్న పాకిస్తాన్ భారత రక్షణ విభాగానికి చెందిన వివిధ వెబ్ సైట్లపై సైబర్ దాడులకు పాల్పడుతోంది. తాజాగా నాలుగు పోర్టల్స్ పై చేసిన దాడుల ను భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీలు విజయవంతంగా అడ్డుకోగలిగాయి. నాలుగు సంస్థలపై పాక్ సైబర్ నేరగాళ్లు దాడులకు పాల్పడగా భారత్ అడ్డుకుంది. మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంస్థలు, ఆర్మీ స్కూల్క్ లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి.

# కేసీఆర్ పాలనలో స్కాములపై కఠిన చర్యలు తప్పవు..

హైదరాబాద్: తెలంగాణలో అవినీతి దోపిడి చేసినవారిపై ఉక్కుపాదం మోపాలని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని బత్తులపల్లిలో పర్యటించిన ఆమె, మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో స్కీముల పేరుతో భారీ స్కామ్‌లు జరిగాయని ఆరోపించారు. గొర్రెల పంపిణీ పథకం కింద పేదల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసిన వారిని ముక్కుపిండి తిరిగి ఆ డబ్బులు రికవరీ చేస్తాం అంటూ సీతక్క ఘాటుగా స్పందించారు. ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా, వినూత్నంగా అమలు చేయబోతోందని ఆమె స్పష్టం చేశారు. అంతేకాదు.. కేసీఆర్ హయాంలో స్కీమ్‌లన్నీ స్కామ్‌లుగా మారాయి. అలాంటి వారిని వదిలే ప్రసక్తే లేదు. ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న ప్రతీ ఒక్కరిని చట్టం ఎదుటకి తీసుకొస్తాం అంటూ హెచ్చరించారు. అదే సమయంలో రామప్ప ఆలయం వరల్డ్ హెరిటేజ్‌గా గుర్తింపు పొందిన నేపథ్యంలో ప్రపంచ దేశాల నుంచి ప్రముఖులకు ఆహ్వానం పంపినట్లు కూడా వెల్లడించారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిద్దాం అని ఆమె పిలుపునిచ్చారు. ఇక గొర్రెల స్కామ్‌కు సంబంధించి ఏసీబీ దర్యాప్తు వేగం పుంజుకుంటోంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మొయినుద్దీన్ ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ పత్రాల్లో అతని ఖాతా నుంచి భార్య ఖాతాకు భారీగా నిధులు బదిలీ అయినట్లు గుర్తించారు. అయితే ఈ స్కామ్‌లో మొయినుద్దీన్‌తో పాటు ఆయన కుమారుడు ఇక్రముద్దీన్ కూడా కీలక పాత్ర పోషించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇద్దరూ పరారీలో ఉండటంతో వారిని పట్టుకునేందుకు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. విచారణ మరింత దిశగా సాగుతుండగా, నిందితుల అరెస్టు కోసం చర్యలు కొనసాగుతున్నాయి.

# కులగణన అంశంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచింది

మొదటి పేజి తరువాయి

కులగణన నమూనానే కేంద్రం అనుసరించాలని తీర్మానించింది. దేశంలోని అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ అంశాల్లో న్యాయం చేసేలా జనగణనను ఎప్పట్లోగా పూర్తి చేస్తుందో కేంద్రం చెప్పాలని డిమాండ్ చేసింది. శుక్రవారం సాయంత్రం న్యూఢిల్లీ అక్బర్ రోడ్డులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సీడబ్ల్యూసీ భేటీ జరిగింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి కమిటీ సభ్యులు దామోదర రాజనరసింహ, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు హాజరయ్యారు. ప్రధానంగా కులగణన, పహల్గాం ఉగ్రదాడిపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడారు. 'తెలంగాణలో కులగణనకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం పాటించిన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరించాల్సిన అవసరం ఉందని సీడబ్ల్యూసీ భావిస్తోంది. తెలంగాణలో కుల సర్వే రూపకల్పన పూర్తిగా పౌర సమాజం, సామాజికవేత్తలు, నాయకుల క్రియాశీల ప్రమేయంతో.. సంప్రదింపులు, పారదర్శక ప్రక్రియ ద్వారా జరిగింది. ఈ సర్వే పూర్తిగా బ్యూరోక్రాటిక్ విధానంలో కాకుండా ప్రజల పరిశీలన నుంచి వచ్చింది. అందువల్ల జాతీయ స్థాయి కులగణన కోసం తెలంగాణ పాటించిన విధానాన్ని అనుసరించాలని సీడబ్ల్యూసీ కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతోంది. కేంద్రం విశ్వసనీయమైన, శాస్త్రీయమైన, భాగస్వామ్య నమూనాను రూపొందించేందుకు వీలుగా మా పూర్తి మద్దతును ప్రకటిస్తున్నాం. సంప్రదింపులు, జవాబుదారీతనం సమ్మిళితత్వంతో విలువలను ప్రతిబింబించే చట్రాన్ని రూపొందించడంలో సహకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..'అని సీడబ్ల్యూసీ తన తీర్మానంలో పేర్కొంది. 'కులగణన ప్రక్రియలో జాప్యం చేయకూడదు. అన్ని రాజకీయ పార్టీలను పూర్తి విశ్వాసంలోకి తీసుకోవాలి. ఈ అంశంపై పార్లమెంట్‌లో వెంటనే చర్చ జరపాలి. ప్రభుత్వం వెంటనే అవసరమైన నిధులను కేటాయించి, జనాభా లెక్కల ప్రతి దశకు నిర్దిష్టమైన సమయాన్ని ప్రకటించాలి. కులగణన వివరాల నమోదు ప్రక్రియ పూర్తి సమగ్రంగా, పారదర్శకంగా ఉండేలా చూడాలి. రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలకు, విద్యా, ఉపాధి అవకాశాలకు ఈ కులగణనే ప్రాతిపదికగా ఉండాలి. కుల గణన సరిగ్గా జరిగి అమలైతే సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుంది..'అని తీర్మానంలో స్పష్టం చేసింది.

## పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు.. నివేదిక ఉంది: కేఏ పాల్



హైదరాబాద్: పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందని అన్నారు. పహల్గామ్‌లో దాడులు ఎవరు చేశారు, ఎందుకు చేశారు, వారి వెనుక ఎవరున్నారనే విషయాలు అమెరికా నివేదికలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ దాడి ఎవరు, ఎవరి కోసం చేశారనే వివరాలు కూడా నివేదికలో ఉన్నాయని తెలిపారు. వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టును టర్కీలోని సౌదీ ఎంబసీలోనే ముక్కలు ముక్కలు చేశారని, అది చేయించింది ఎవరు, చేసింది ఎవరో కూడా అందరికీ తెలుసని అన్నారు. ఈ దుర్ఘటనను ప్రపంచమంతా ఖండించిందని, కానీ ట్రంప్ మాత్రం మిలియన్ల డాలర్లు తీసుకొని సౌదీని కాపాడారని ఆరోపించారు. రాజకీయాల్లో డబ్బుతో ఎవరినైనా కొనేసే కుట్రలు చేస్తున్నారని, ఆ చట్టాన్ని కూడా డబ్బుతో కొనేస్తున్నారని విమర్శించారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ, రష్యా ఆక్రమించిన 20 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యాకు ఇచ్చేయాలని ట్రంప్ మాట్లాడుతున్నారని, దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ట్రంప్ ప్రకారం చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని చైనాకు ఇచ్చేయాలా అని ప్రశ్నించారు. ఆ విషయానికి వస్తే చైనా ఆక్రమించిన హాంకాంగ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ప్రాంతాలను కూడా ఆ దేశానికే ఇచ్చేయాలా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అంగోలా అధ్యక్షుడితో
# ఢిల్లీలో ప్రధాని మోదీ భేటీ

ఢిల్లీ: ఉగ్రవాదం, దానికి మద్దతునిస్తున్న శక్తులపై అత్యంత కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి భారత్ సంపూర్ణంగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి పెను ముప్పు అని అభివర్ణించారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా ప్రభుత్వం మద్దతు ఇవ్వడం పట్ల మోదీ కృతజ్ఞతలు తెలిపారు. "ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువు. దీనిని ఎదుర్కోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదులు, వారికి అండగా నిలిచే వారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకునేందుకు మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్, అంగోలా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

## అలాంటి నిర్మాణాలను పేల్చేస్తామంటూ
## పాక్ రక్షణ మంత్రి హెచ్చరిక... తీవ్రంగా స్పందించిన బీజేపీ

ఢిల్లీ: సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. సింధూ నదీ జలాలను భారత్ మళ్లించేందుకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని ధ్వంసం చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ హెచ్చరించారు. ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ వాటా నీటిని మళ్లించేందుకు భారత్ చేసే ఏ ప్రయత్నమైనా తమ దేశంపై దాడిగా పరిగణిస్తామని ఆయన అన్నారు. "ఒకవేళ భారత్ అలాంటి నిర్మాణ ప్రయత్నం చేస్తే, పాకిస్థాన్ ఆ నిర్మాణాన్ని నాశనం చేస్తుంది" అని ఆసిఫ్ పేర్కొన్నారు. ఇటీవల పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ దాడి తర్వాత, దశాబ్దాల నాటి సింధూ జలాల ఒప్పందం అమలును భారత్ పక్కన పెట్టే ఆలోచనలో ఉంది. భారత్ ఒకవేళ ఒప్పందాన్ని నిలిపివేస్తే, అది పాకిస్థాన్ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, దీర్ఘకాలికంగా నష్టం వాటిల్లుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఖ్వాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ మాట్లాడుతూ, ఇలాంటి బెదిరింపులు పాకిస్థానీయులలో ఉన్న భయాన్ని సూచిస్తున్నాయని అన్నారు. "ఖ్వాజా ఆసిఫ్ భయంతో వణికిపోతున్నారు. ఆయన పాకిస్థాన్ రక్షణ మంత్రి అయినప్పటికీ, నియంత్రణ ఆయన చేతుల్లో లేదు. ఆయన కేవలం 'ప్రకటనల మంత్రి', నిరంతరం బెదిరింపులు చేస్తున్నారు. పాకిస్థానీయుల భయం స్పష్టంగా కనిపిస్తోంది. వారికి రాత్రుళ్లు నిద్ర పట్టడంలేదు" అని అన్నారు. సింధూ జలాల ఒప్పందంపై పాకిస్థాన్ నేతలు గతంలో కూడా పలు సందర్భాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ గతంలో మాట్లాడుతూ, సింధూ నదిలో నీరు పారకపోతే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది, దాని నాగరికతకు తామే నిజమైన సంరక్షకులమని ఆయన పేర్కొన్నారు.

## కేదార్‌నాథ్ ఆలయానికి తొలిరోజు పోటెత్తిన భక్తులు..
# 30వేల మందికి పైగా భక్తుల దర్శనం

ఢిల్లీ: కేదార్‌నాథ్ ఆలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 30 వేల మందికిపైగా కేదార్‌నాథుడిని దర్శించుకున్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు వేద మంత్రోచ్చారణతో కేదార్‌నాథుని ఆలయ ద్వారాలు తెరచుకున్న విషయం తెలిసిందే. నిన్న సాయంత్రం 7 గంటల వరకు అధికారిక గణాంకాల ప్రకారం 30 వేల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారు. ఇందులో 19,196 మంది పురుషులు ఉండగా, 10,597 మంది మహిళలు, 361 మంది ఇతరులు ఉన్నారని అధికారులు వెల్లడించారు. శుక్రవారం కేదార్‌నాథ్ ధామ్ తలుపులు తెరుచుకున్న సందర్భంగా భారత సైన్యం యొక్క గర్వాల్ రైఫిల్స్ బృందం భక్తి గీతాలను వాయించింది. అలాగే ధామ్ పోర్టల్ ప్రారంభోత్సవానికి ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా హాజరయ్యారు. కేదార్‌నాథ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముఖ్య సేవక్ భండారాలో భక్తులకు ముఖ్యమంత్రి ప్రసాదం పంపిణీ చేశారు. మే 4న బద్రీనాథ్ తలుపులు తెరుచుకుంటాయని ఈ సందర్భంగా సీఎం ధామి వెల్లడించారు. సీఎం ధామి మాట్లాడుతూ... "దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులను స్వాగతించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉంది. ప్రతి స్థాయిలో తీర్థయాత్రను నిరంతరం పర్యవేక్షిస్తుంది. తీర్థయాత్ర మార్గాల్లో వివిధ ప్రాథమిక సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశాం. చార్ ధామ్ యాత్ర రాష్ట్ర జీవనాడి కూడా. ఈ తీర్థయాత్ర లక్షలాది మందికి జీవనాధారం" అని ఆయన అన్నారు. కేదార్‌నాథ్ పునర్నిర్మాణ పనుల కోసం రూ. 2000 కోట్లు కేటాయించినట్లు సీఎం ధామి ప్రకటించారు. అలాగే గౌరీకుండ్ నుంచి కేదార్‌నాథ్ వరకు రోప్‌వే ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాగా, పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ప్రతి ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాన్ని మూసివేస్తారు. శీతాకాలంలో దాదాపు ఆరు నెలల పాటు ఈ ఆలయ తలుపులు మూసే ఉంటాయి. ఆ సమయంలో ఆలయం మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటుంది. తిరిగి వేసవిలో ఈ ఆలయ తలుపులు తిరిగి తెరుస్తారు.

# హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు!

హైదరాబాద్: మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ 33 జిల్లాల్లో 32 జిల్లాల నుంచి జాతీయ రహదారులు వెళ్తున్నట్లు చెప్పారు. "రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయి. రహదారుల అనుసంధానం అన్నిటికంటే ముఖ్యమైనది. అందుకే వాజ్‌పేయీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని తీసుకొచ్చింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని నిలిపివేసింది. రోడ్ల నిర్మాణంపై రూ.లక్షల కోట్లు ఎందుకని ఆనాడు విమర్శించారు. 2014లో తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు ఉండేవి. పదేళ్ల తర్వాత అవి 5,200 కిలోమీటర్లకు చేరుకున్నాయి. తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి జరుగుతోంది. అనుసంధానం కోసం మోదీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు పెడుతోంది. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నాం. హైదరాబాద్–శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. హైదరాబాద్–విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# మోదీ అమరావతికి మట్టి, సున్నమే ఇచ్చారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే అయినప్పటికీ, ప్రధాని మోదీ హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె ఆరోపించారు. "మోదీ తీరు చూస్తే చిచ్చుబుడ్డి తుస్సుమంది అనక తప్పదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 94(3) సెక్షన్ ప్రకారం నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే. నూతన రాజధానిలో మౌలిక సదుపాయాలు కల్పన కేంద్రం కల్పించి ఇవ్వాల్సిందే. విభజన చట్టంలో కేంద్రం విధులేంటో ఇంత స్పష్టంగా పేర్కొంటే.. మరి ప్రధాని మోదీ గారు మనకు ఇస్తున్నది ఏమిటి? ఆనాడు 2015లో మట్టి కొట్టారు. నేడు సున్నం కొట్టి వెళ్ళారు. 10 ఏళ్ల క్రితం ఏం చెప్పి ఆంధ్రులకు తీరని ద్రోహం చేశారో.. నేడు అవే అబద్ధాలను అందంగా చెప్పి ఘరానా మోసం చేశారు. మళ్ళీ "అభివృద్ధి చేస్తాం, భుజాలు కలుపుతాం" అంటూ బూటకపు మాటలు చెప్పారు. 5 కోట్ల మంది కలల సౌధం అమరావతికి 2015 నుంచి అన్ని చేశామని పచ్చి అబద్ధాలు చెప్పారు. అన్ని ఇస్తే మాకు రాజధాని నిర్మాణం ఇంతవరకు ఎందుకు కాలేదు?. అమరావతి నిర్మాణానికి ఖర్చయ్యే లక్ష కోట్లలో ఒక్క రూపాయి అయినా ప్రకటించారా? రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అని హామీ ఇచ్చారా? కనీసం అమరావతికి చట్టబద్ధత ఇస్తున్నామని చెప్పారా? పోనీ విభజన హామీలపై టైమ్ బాండ్ క్లారిటీ ఇచ్చారా? చంద్రబాబు గారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మోదీని నమ్మి మళ్ళీ మళ్ళీ మోసపోతున్నట్లు తెలుసుకోవాలి. ఏదో ఉద్ధరిస్తారని, కాసులు కురిపిస్తారని నమ్మి ఒకసారి రాత్రి గోతిలో పడ్డ చంద్రబాబు గారు.. మళ్ళీ మోదీని పిలిచి అదే గోతిలో పగలు పడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాజధానికి కావాల్సింది అప్పులు కాదు.. నిధులు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, అప్పు పుట్టనిదే జీతాలకు దిక్కులేదని చెప్పే మీరు రాజధాని నిర్మాణానికి ఎవరిని అడిగి రూ.60 వేల కోట్లు అప్పు తెస్తున్నారు? వడ్డీల భారం మోసేదెలా? వరల్డ్ బ్యాంక్, ADB, KFW, హడ్కోల దగ్గర రాష్ట్రాన్ని ఎందుకు తాకట్టు పెడుతున్నారు? ప్రభుత్వ భూములు అంటే ప్రజల ఆస్తి వాటిని అమ్మి రాజధాని ఎలా కడతారు? కేంద్రం మెడలు వంచే దమ్ములేక భావితరాల మీద అప్పు భారం ఎందుకు మోపుతున్నారో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు గారు సమాధానం చెప్పాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతం.. సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

అమరావతి: రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమం విజయవంతంపై ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, భాగస్వామ్య పక్షాలకు సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. ప్రజల సహకారంతో, కేంద్ర మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి, మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం అని తెలుపుతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ఆదివారం -04 -మే-2025

# కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి....

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలను ఏర్పాటు చేయాలి....

ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్ష నిర్వహించిన -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే.03. యాసంగి పంట కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరం లిఫ్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు జిల్లాలో 15 వేల క్వింటాళ్ల ధాన్యం కూడా లిఫ్ట్ చేయడం లేదని, అకాల వర్షాలు కురిస్తే అనవసరంగా నష్టం వస్తుందని, హమాలీల కొరత లేకుండా చూసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల




సమస్య అధికంగా ఉంటుందని, ప్రతి కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద అవసరమైన మేర హామీలీలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి కొనుగోలు చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా కోత విధించవచ్చని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అధికంగా ఉందని , గతంతో పోల్చితే దిగుబడి ముందుగానే వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి ఓ శ్రీ మాల, డి ఎ వో ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి.....

ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి....

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03.పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం లో యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని కుర్మపల్లి , పెద్దపల్లి మండలం లోని అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో



తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపు కోసం అవసరమైన మేర వాహనాలు, హామాలీ కూలీలను అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలోని బహుజనులకు జీవితాలకు వెలుగు లు నింపిన మాన్యశ్రీ. కాన్షీరామ్



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ఇవ్వటానికి తమ కుటుంబాలను, తమ జీవితాలను త్యాగం చేసి, అమరులైన మహనీయుల త్యాగాలను ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు వివరిస్తూ.... బహుజనులను రాజ్యాధకారులుగా చేయటానికి తన జీవితాన్ని త్యాగం చేసి,భారత రాజ్యాంగాన్నిలి తమ పార్టీ మ్యానిఫెస్టో గా పెట్టుకొని మనువాదుల అహంకారాన్ని అణిచి వేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ'ని అనతి కాలంలోనే జాతీయ పార్టీగా చేసి, దేశంలోని అన్ని మతాల విశ్వాసాలను గౌరవిస్తూ, అన్ని కులాల ఆత్మగౌరవంను కాపాడుకుంటూ...... బహుజనులే మన దేశాన్ని పరిపాలించాలని, తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ ఎదుగుదల కొరకు శ్రమించిన బహుజన రాజ్యాధికారి నేత మాన్యశ్రీ కాన్షీరామ్" మార్గంలో బెహన్ జి మాయావతి నాయకత్వంలో పనిచేస్తున్న 'బహుజన్ సమాజ్ పార్టీ'కి బహుజనులు సంపూర్ణ మద్దతు ఇస్తే, ఈ దేశంలో అన్ని కులాలు, మతాలు స్వేచ్ఛగా జీవించగలిగే స్థాయిలో భారతదేశాన్ని నిలబెడుతుంది బహుజన్ సమాజ్ పార్టీ. ఇప్పుటి వరకు దేశములోని కులలి సంఘాలు ౧- మతలి సంఘాలులి ' అగ్రవర్ణలి పార్టీ'లకులి జేబు సంస్థల గా మారి, ఆయా పార్టీల కార్యకర్తల కంటే కూడా, అగ్రవర్ణ పార్టీల విజయాలకు ఎక్కువగా శ్రమించి, మద్దతు ఇచ్చి , బహుజనుల అణచివేతకు కారణము అయినాయి. ఇప్పటికైనా అందరూ ఏకతాటిపై బహుజన్ సమాజ్ పార్టీ'కి మద్దతుగా పనిచేస్తే , మన దేశాన్ని కాపాడుకుంటాం, మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటాం. మన సమస్యల కొరకు మన పార్టీ పనిచేస్తుంది కానీ, మనల్ని బానిసలుగాలి చూసే అగ్రవర్ణలి పార్టీలులి ఎందుకు పనిచేస్తాయి ?. ఆలోచించండి గుంటూరులి , బహుజన్‌లి సమాజ్‌లి పార్టీ

# ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు పలువురు దాతలు :జి. జి .హెచ్ .కు చేయూత ప్రారంభోత్సవం



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు కి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ1.60 కోట్ల విలువైన వెంటిలేటర్లను, జిఎంసి లో చదువుకున్న 80వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 9 లక్షల చెక్ (పెర్కలేషన్ తవ్వకానికి మరియు ఇతర డ్రైన్ వ్యవస్థకు) వితరణను మరియు రూ. 22 లక్షలవిలువైన స్టెప్ డౌన్ ఐసీయూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి (భాష్యం పేరమ్మ ట్రస్టు ఎయిర్ కండీషనర్ లు మరియు భారత్ ఫార్మా సంస్థ వాళ్ళు మంచాలు). డొనేట్ చేసారు . ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ అహ్మద్ మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని) తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ దాతలు భాష్యం రామకృష్ణ తో కలిసి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని గుంటూరు జిజిహెచ్ లోగోను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ...లి వెంటిలేటర్లు, స్టెప్ డౌన్ ఐసీయూ సహకారం, ఏసీలు అందించిన దాతలకు అభివందనం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వీస్ బ్లాక్ నిర్మాణాన్ని రామచంద్ర



ప్రభు బాధ్యత తీసుకోవడం, లిఫ్టులు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావడం, ఐ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేయడం, ఇలాంటివన్నీ చేయించగలుగుతున్నామంటే అది దాతలకు మాపై ఉన్న నమ్మకమే కారణం రూ. 2 కోట్ల విలువైన 4 నియో నేటల్ వెంటిలేటర్లు, 6 మొబైల్ వెంటిలేటర్లు, బెడ్స్, ఏసీలు, ఏర్పాట్లు అందజేసిన దాతలకు గుంటూరు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను రెడ్ క్రాస్ అనేది వందల సంవత్సరాల నుంచి సేవా అందిస్తున్న సంస్థ. ప్రపంచవ్యాప్తంగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సంస్థ. సాధారణంగా ఎక్కడైనా స్థాపించిన వ్యక్తులు పక్కకు వెళ్ళగానే ఆ సంస్థలు నిరుపేర్యం అవుతాయి. కానీ రెడ్ క్రాస్ సంస్థ అనేది నిస్వార్థంగా, సమాజ సేవకు కట్టుబడి ముందుకు వెళ్తుంది. లిండ్ మెడికల్ అనే ఫార్మా కంపెనీకి సంబంధించిన సంస్థ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత ఐదేళ్లలో ఇలాంటి సేవ, దాన కార్యక్రమాలు అరుదుగా జరిగాయి. చేయాలని మనసు ఉన్న, అసమర్ధ నాయకత్వం వల్ల దాతలు కూడా ముందుకు రాలేని పరిస్థితి గడిచిన ఐదేళ్లలో చూసాం గడిచిన 10 నెలల్లో దాతలు, అభ్యుదయవాదులు ఎందరో గుంటూరు జనరల్ ఆసుపత్రికి సహకారం అందించడానికి ముందుకు వచ్చార వైద్యులు , స్టాఫ్ , నర్సింగ్ అందరూ అద్భుతంగా పనిచేస్తున్నారు అని అందరికీ అభినందలు తెలిపారు మరియు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కో చైర్మన్ మహెూమ్మద్ నశీర్ మాట్లాడుతూప్రభుత్వ ఆసుపత్రి అవసరతలని గుర్తించి ముందుకు వచ్చిన దాతలకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు .గౌరవ కేంద్ర ప్రభుత్వం మంత్రివర్యులు వారి సహకారం తో ఎంతో మంది దాతలు ముందుకురావడం చాలా సంతోషం గా ఉందని తెలియచేశారు .ఏ సమస్యలు ఉన్న గౌరవ ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మంత్రి ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి కార్పోరేట్ స్థాయి లో వైద్యం అందించడానికి కృషి చేస్తామన్నారు.మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు చేస్తున్న సేవలు. భాష్యం సంస్థలు, నాట్కో సంస్థలు ముందుకు రావడం చాలా సంతోషం గా ఉంది అని మంచి గా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సూపరింటెండెంట్ డాక్టర్ .ఎస్. ఎస్ .వి .రమణా మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి చేస్తూ నెక్ట్ లెవెల్ తీసుకెళ్ళడానికి , కేంద్ర మంత్రివర్యులైన పెమ్మసాని చంద్రశేఖర్ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ , ఆరోగ్య శాఖ మంత్రి మరియు కలెక్టర్ అందరూ కృషి చేస్తున్నారు అని తెలియచేశారు. లి ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏపీ స్టేట్ కమిటీ సభ్యులు, దాతలు, భాష్యం సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ భారత్ ఫార్మా %ం% మెడికల్ ఆక్సిజన్ ఆక్సిజన్ కంపెనీ ప్రతినిధులు, జిఎంసి పూర్వ (1980) విద్యార్థులు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి జడ్పీ చైర్పర్సన్ క్రిస్టినా లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు డిప్యూటీ మేయర్ షేక్ సజీల తదితరులు పాల్గొన్నారు.హాస్పిటల్ వైద్యులు, స్టాఫ్ ,నర్సింగ్ విద్యార్థులు మరియు మినిస్టీరియల్ సిబ్బంది ,పాల్గొన్నారు. ఇట్లు సూపరింటెండెంట్

# ఈరోజు ఉదయం కూర్మన్నపాలెం జంక్షన్లో






( జనం రిపోర్టర్ ) : ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ సాంగ్ చేయకూడదని ఉద్యోగస్తులు ప్రైవేట్ కార్మికులు చేస్తున్న నిరాహార దీక్ష 1500 రోజుల మేరకు చేరుకున్న సందర్భంగా ఈరోజు కార్మికులు చేస్తున్న దీక్ష పోరాటానికి తమ వంతు సంఘీభావంగా తెలుపుతూ దీక్షా శిబిరంలో కార్మికులతో పాటు కూర్చున్న సోడా దాసి సుధాకర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మరియు స్టీల్ ప్లాంట్ ఉద్యమ జేఏసీ నేత ఆదినారాయణ గారితో స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ సాంగ్ కాకుండా చేయడానికి ప్రభుత్వంపై పోరాటచేయటానికే మాట్లాడుతున్నారు

# నీట్' పరీక్షకు భద్రత ఏర్పాట్లు.... పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీపీ....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని రేపు 4న. నిర్వహించనున్న నీట్ నిర్వహణకు మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 04 పరీక్ష కేంద్రాలు తెలంగాణ ఆదర్శ పాఠశాల రాజీవ్ నగర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, డిగ్రీ కాలేజ్ లోని పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. మంచిర్యాల్ లో నాలుగు సెంటర్లలో నీట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. నీట్ పరీక్ష ను ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించడం లో భాగంగా సెంటర్లను విజిట్ చేయడానికి రావడం జరిగిందని అన్నారు. నాలుగు సెంటర్లలో 1224 మంది స్టూడెంట్స్ ఉన్నారు, వాళ్ళకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఏరియాలలో 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది ఉండకుండా చూస్తాము. సెక్టార్ సూపర్డెంట్ తో మాట్లాడడం జరిగింది. లోపల ఉన్న అన్ని సిస్టమ్స్ ఇన్విజి లెటర్స్ అందరికీ కూడా ప్రత్యేకంగా ఇన్స్ట్రక్షన్స్ లను కమిటీ ద్వారా ఇస్తారు. పోలీస్ సిబ్బంది జాగ్రత్తగా బయట వారిని తనిఖీ చేసి లోపలికి పంపడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్త్ పటిష్టంగా ఏర్పాటు చేస్తాము అని సీపీ తెలిపారు. విద్యార్థులు సెంటర్‌లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లొద్దని, విద్యార్థులకు తల్లితండ్రులు పరీక్ష కేంద్రాలకు అనుమతి సమయం కన్నా ముందుగా వచ్చి పోలీస్ వారికీ సహకరించగలరు అని సూచించారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ పూరషోత్తం తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు సమ్మె నోటీసు అందించిన ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03 కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న. జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొంటున్నారని తెలియజేస్తూ, శనివారం ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకులు సమ్మె నోటీసు ఇచ్చారు.అనంతరం యునైటెడ్ ఫోరం నాయకులు మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని, కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అమలు చేయాలని,గత అగ్రిమెంట్ ప్రకారం ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని,ఎన్టిపిసి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ పూర్తి అలవెన్సు చెల్లించాలని, కనీస పెన్షన్ నెలకు 9 వేల రూపాయల అమలు చేయాలని,తదితర డిమాండ్లతో దేశవ్యాప్త అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న. జరిగే సమ్మెలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో యునైటెడ్ ఫోరం నాయకులు ఐఎన్టియుసి భూమల చందర్, సిఐటియు నాంసాని శంకర్, ఐఎఫ్టియు చిలుక శంకర్, ఏఐటియుసి ఆర్ లక్ష్మణ్, టిఎన్టియుసి ఏ శ్రీనివాస్, జిఏఎన్సిడబ్ల్యూయు ఆర్ రాజ మల్లయ్య, బిఆర్టీయు ఇజ్జగిరి భూమయ్య, హెచ్ఎంఎస్ డి సత్యం, కేసీఎంఎస్ చింతల సత్యం, టియుసిఐ జి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# కేకే రాజు గారి స్మృతిలో ప్రేమపూర్వక భోజన వితరణ-దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : సేవే పరమ ధర్మం అనే సిద్ధాంతాన్ని అనుసరించి, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా, ఈరోజు చిగురుపాటి విజయరాణి గారి నాన్నగారు కేకే రాజు గారి జ్ఞాపకార్థం ప్రత్యేకమైన భోజన పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధ, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారి సమష్టి కృషితో, నిరుపేదలకు ఆహారం అందించాలనే మంచి ఉద్దేశంతో భోజనాన్ని పంపిణీ చేశారు.ఈ భోజనాన్ని పొదిలి పరిసర ప్రాంతాల్లో జీవనోపాధి కోసం అన్వేషిస్తున్న నిరుపేదలకు అందజేయడంతో పాటు, నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమంలోనూ పంపిణీ చేశారు. దీనివల్ల ఆహారాన్ని పొందిన వారు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కట్టుబడి ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం సమాజంలో మానవత్వాన్ని, సహాయసహకారాల విలువను మరింత గుర్తుచేసేలా చేసింది.సేవకే అర్థం జీవితం దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ద్వారా మానవత్వానికి నూతన నిర్వచనం!

## : శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాగుతున్న సత్సేవా భోజన కార్యక్రమానికి కొత్త హారతులుసమాజ సేవకు అంకితమై స్థాపితమైన దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతో మంది దివ్యాంగులకు, నిరుపేదలకు, వృద్ధులకు ఆసరాగా నిలుస్తోంది. ఆ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజన కార్యక్రమం అనేక మంది ఆకలితో బాధపడుతున్న వారికి జీవనాధారంగా మారుతోంది. ఈ ఆదర్శభరిత కార్యక్రమాన్ని గమనించిన పొదిలిలోని శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు తమవంతు పాత్రగా ప్రతి శనివారం నాడు స్వయంగా మంచి భోజనం అందజేస్తామని హామీ ఇచ్చారు. వారి ఆ హామీ ప్రకారం, ప్రతి వారం శనివారం దినం ప్రత్యేకంగా నిర్వహించబడుతోంది. ఈ శనివారం నాడు కూడా అదే ఉత్సాహంతో, ప్రేమతో, సమర్పణతో వెంకయ్య స్వామి గుడి యాజమాన్యం తయారు చేసిన భోజనాన్ని ఫౌండేషన్ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ప్రత్యేక ప్రాంతంలో ఏర్పాటు చేసి, అతి సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు గారు, ఆంజనేయులు గారు, రాధ గారు, బ్రహ్మారెడ్డి గారు, శ్రీను గారు తదితరులు పాల్గొన్నారు. వారు స్వయంగా భోజనం ప్యాకింగ్ చేయడంలోనూ, పంపిణీ చేయడంలోనూ క్రియాశీలకంగా పాల్గొన్నారు. ఈ సంఘటనా పట్ల పలువురు ప్రజలు ప్రశంసలు గుప్పిస్తున్నారు. "సేవే మానవధర్మం" అన్న మాటను జీవనవిధానంగా మలచుకుని పనిచేస్తున్న దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆదర్శంగా నిలుస్తోంది. అటు గుడి యాజమాన్యం అందిస్తున్న సహకారం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు... -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మే 03. పెద్దపల్లిసమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శిన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవొచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ మల్లేశ్వర స్వామి ని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ అదనపు కమిషనర్



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి సేవలోరాష్ట్ర దేవదాయశాఖ అదనపు కమీషనరు తెనాలి చంద్రకుమార్ దంపతులుశనివారము ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయశాఖ అదనపు కమీషనరు తెనాలి చంద్రకుమార్ దంపతులు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్చారణల నడుమ మేళతాళములతో అదనపు కమీషనరు దంపతులకు సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో అదనపు కమీషనరు దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితులచే వేద ఆశ్వీరవచనము చేయగా అదనపు కమీషనరు దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటము, ప్రసాదములను ఆలయ ఉపకమీషనరు శ్రీ గోగినేని లీలాకుమార్ అందజేసినారు.(సం/- గోగినేని లీలాకుమార్) ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

## ప్రజల్లో నుంచి పుట్టిన నాయకుడు...

# ఎమ్మెల్యే ఎమ్.ఎస్.రాజు



మడకశిర జనం రిపోర్టర్: భారత దేశం అందరికీ అన్ని హక్కులు పొందాలన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను, తెలుగు దేశం పార్టీ అభివృద్ధి కి మరియు సిద్ధాంతలు పాటిస్తూ, ఎన్టీఆర్ తెలుగు జాతి కి రూపొందించిన తెలుగు దేశం పార్టీ అడుగు జాడల్లో మరియు తెలుగు దేశం కోసం అహర్నిశలు పాటు పడుతున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రియమైన శిష్యుడు మరియు మడకశిర అభివృద్ధి కి అన్ని విధాల పెద్ద దిక్కుగా ఉన్న నాయకుడు తెలుగు దేశం మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు కి తెలుగు దేశం సీనియర్ నాయకుడు డీలర్ రాజు సోదరుడు ప్రకాష్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు అన్ని విధాల చూడాలని, ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరుకున్నాడు

## 50వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నెల రోజుల వ్యవధిలో అత్యవసర టేండర్ పిలిసి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శ్రీకారం



మాధవధార ( జనం రిపోర్టర్ ) : జీవీఎంసీ 50 వార్డ్ సత్యా నగర్ లో 20 లక్షల రూపాయలు విలువ గల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 50 వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ 50వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత నెలలో అకాల వర్షాలకు సత్యానగర్ కొండవాలు ప్రాంతంలో ఓ ఇంటి గోడ కుంగిపోయింది. ఈ విషయంపై తక్షణమే వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వార్డులో పర్యటన చేయించారు. ఈ మేరకు వార్డు పరిధిలో గల సత్యానగర్ లో నూతన రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపం లేకుండా వేగవంతం చేయాలని అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు. రానున్న రోజుల్లో వార్డు పరిధిలో ఉన్న పెండింగ్ పనులను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము,రాష్ట్ర జనసేన నాయకులు సంకు వెంకటేశ్వరరావు,రాష్ట్ర బిజెపి నాయకులు మూల వెంకటరావు,అప్పలకొండ యాదవ్ ,టీడీపీ నాయకులు రంధి ఈశ్వరరావు, బంగారయ్య, రామకృష్ణ, మల్లు నాయుడు, ఆనందరావు,అధికారులు, సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుండి చీర్యాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి ప్రత్యేక ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభత్సవ కార్యక్రమం లో పాల్గొన్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్....




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03. చీర్యాల, సూర్యాపేట జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన చీర్యాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుండి, నేరుగా ప్రత్యేక ఆర్టీసీ బస్ సర్వీస్‌ను ప్రారంభించిన సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్



ఠాకూర్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తీర్థయాత్రికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రత్యేక బస్ సర్వీసును అందుబాటులోకి తెచ్చాం భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా చీర్యాల స్వామివారి దర్శనం చేసుకోవడం కోసమే ఈ చర్య" అని పేర్కొన్నారు. ఈ బస్ సర్వీస్ వలన హైదరాబాద్ నగరం నుండి వచ్చే భక్తులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలగనుంది. తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ బస్సు నిత్య సర్వీస్‌గా నడపబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన పోలీస్ కమిషనర్




చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : విద్యార్థులు కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని స్థానిక లిటిల్స్ ఏలాండ్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. లిటిల్స్ ఐలాండ్ హైస్కూల్ చొప్పదండి మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి విజయం డంకా మోగించింది. 600 మార్కులకు గాను మేఘన 571, సాత్విక 568, తిరుమల్ 561,సన 557, అవినాష్ 556, అశ్విత 553, అక్షిత 548 మార్కులను సాధించారు. విద్యార్థులను శనివారం రోజునా కరీంనగర్ జిల్లా పోలిష్ కమిషనర్ గౌస్ ఆలం ప్రత్యేకంగా పుష్ప గుచ్ఛములతో అభినందించారు. ఈ కార్యక్రమంలో లిటిల్స్ ఐలాండ్ పాఠశాల కరస్పాండెంట్ కె.రవి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సు నిర్వహణ...

**భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి....**

**ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....**



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03. పెద్దపల్లి ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 5 నుంచి మే 19 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పెద్దపెల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రత్యేక అధికారిగా ఉంటూ పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 3 బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి గ్రామ పంచాయతీ లో 2 రోజుల పాటు రెవెన్యూ సదస్సు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఎలిగేడు తహసిల్దార్ ఎం.డి బషీరుద్దీన్ ఆధ్వర్యంలోని టీం -1 ఎలిగేడు గ్రామంలో మే 5,6 తేదీలలో, లాలపల్లి గ్రామంలో మే 7,8 తేదీలలో, నారాయణ పల్లి గ్రామంలో మే 9,12 తేదీలలో, శివ పల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్ (తహసిల్దార్ క్యాడర్) బి.యక్కన్న ఆధ్వర్యంలో టీం-2 బుర్హాన్ మియాపేట గ్రామంలో మే 5,6 తేదీలలో, నర్సాపూర్ గ్రామంలో మే 7,8 తేదీలలో, సుల్తాన్ పూర్ గ్రామంలో మే 9,12 తేదీలలో, లోకాపేట గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. కలెక్టరేట్ నాయబ్ తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో టీం-3 దూళికట్ట గ్రామంలో మే 9,12 తేదీలలో, ర్యాకాదేవపల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో , రాముల పల్లి గ్రామంలో మే 15,16 తేదీలలో, ముప్పిరి తోట గ్రామంలో మే 17,19 తేదీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారం పై ఎలిగేడు మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎలిగేడు మండలంలో భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో డబ్బు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని, రెవెన్యూ సదస్సుల అంశం ప్రతి ఒక్కరికి తెలిసేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్,ఎలిగేడు తాహసిల్దార్ బషీరో ద్దీన్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం.... -జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03. మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కస్తూరిబాబ్ గాంధీ బాలిక విద్యాలయంలో గర్ల్స్ కోసం 15 రోజులపాటు నాలుగు నుంచి 20 వరకు సంగీతం నృత్యం చిత్రలేఖనం, కంప్యూటర్ నైపుణ్యాలు అకాడమిక్ ఎన్రీచ్మెంట్ స్పోకెన్ ఇంగ్లీష్ , గణితం, శారీరక అభివృద్ధి, యోగ వంటి వివిధ అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. వేసవి శిబిరాన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు వినియోగించుకోవాలని, ఈ అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావచ్చని శిక్షణ ఇచ్చే వారికి గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు 7661023766 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# యువకుడు ఆత్మహత్య



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : పట్టణంలోని రెండో వార్డ్ లో నివాసం ఉంటున్న యువకుడు శుక్రవారం రాత్రి ఫ్యానుకు ఉరివేసుకొని సరిపోయిన సంఘటన రెండవ వార్డ్ లో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితేపల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలము జానపాడు గ్రామ నివాసి అయిన బిళ్ళ నరసింహారావు 30 సంవత్సరములు అను అతను తన భార్య అయిన సాయి దేవి తో కలసి రేపల్లె లోని రెండవ వార్డ్ లో అద్దె ఇంటిలో గత 8 నెలలుగా నివాసము ఉంటూ, రేపల్లె లోని పీపుల్స్ కోపరేటివ్ సొసైటి ఫైనాన్స్ కంపెనీలో రికవరీ ఏజంట్ గా పని చేస్తూ ఉన్నట్లు, గత రెండు రోజుల క్రితము నరసింహారావు తానూ పనిచేసే ఉద్యోగము మాని వేసినట్లు, ఉద్యోగమూ విషయము పై భార్య భర్త లు ఇద్దరు గొడవ పడినట్లు, అంతట మనస్తాపము చెంది రాత్రి సమయములో ఇంటిలోని ఫ్యాను కు ఉరి వేసుకుని చనిపోయినట్లు, మృతుని కి పిల్లలు లేనట్లు, మృతుని తండ్రి అయిన బిళ్ళ కోటేశ్వరరావు ఇచ్చిన రిపోర్ట్ మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ%×% ఏ మల్లిఖార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు... మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ విశాలలోని మార్చి రేగి తరలించి పంచనామానంతరం పోస్టుమార్టం నిర్వహించారు అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు

## పెద్దపల్లి జిల్లా కల్వచర్లలో మహిళా దారుణ హత్య?



మంథని ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : పెద్దపల్లి జిల్లా మే03పెద్దపల్లి జిల్లాలో దారుణ హత్య చోటు చేసుకుంది,ఓ మహిళను అత్యంత కిరాతకంగా హతమార్చిన భయానక ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రామగిరి మండల పరిధిలోని కల్వచర్ల గ్రామ శివారులో గుర్తు తెలియని దుండగులు మహిళ తలపై సిమెంట్ ఇటుకలతో కొట్టి హత్య చేశారు.హత్య అనంతరం మృతదేహాన్ని గ్రామ శివారులో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ మేరకు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు హుటాహుటిన రామగిరి పోలీసులకు సమాచారం అందజేయగా.. వారు ఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అక్కడున్న ప్రాథమిక ఆధారాలను సేకరించారు. అయితే, మహిళను సిమెంట్ ఇటుకతో దుండగులు బలంగా కొట్టి చంపినట్లుగా పోలీసులు నిర్ధారించారు. మృతురాలు మంచిర్యాల జిల్లా ఐబీ తాండూరు గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా రామగిరి పోలీసులు వెల్లడించారు.

## నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో తనిఖీలు... నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించిజరిమానాలు...





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03. రామగుండం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు శనివారం వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి, నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించి, ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లో శాన్వి ఫామిలీ రెస్టారెంట్ కు పది వేల రూపాయలు , నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న చంద్రబాబు కాలనీలోని దేవేందర్ కిరాణా దుకాణానికి రెండు వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వల్లే దేశవ్యాప్త కులగణనకు కేంద్ర నిర్ణయం టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి:కాంగ్రెస్ పార్టీ కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన, జనగణన చేస్తామని నిర్ణయం తీసుకుందని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో రాజభద్రయ్య పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర చేసి ఈ దేశంలో 70ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఇంకా నిరుపేదలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉండడానికి కారణం తెలుసుకొని దేశంలో కులగణన చేస్తానని మాట ఇచ్చినాడు.ఆ మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణనను చేసి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ ఆలోచనతోనే దేశ వ్యాప్తంగా కుల గణన అంశం చర్చకు వస్తుందని, దీని కోసం ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా రాహుల్ గాంధీకి రాజభద్రయ్య ధన్యవాదాలు తెలిపారు.

## శింగనమల పంచాయితీ కార్యదర్శిగా చంద్రమౌళి



శింగనమల ( జనం రిపోర్టర్ ) : ఇంఛార్జ్ పంచాయితీ కార్యదర్శిగా తరిమెల పంచాయితీ కార్యదర్శి చంద్రమౌళిని నియమించబడ్డాడని అధికారులు శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. గతంలో శింగనమల పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న లీలారాణి మెడికల్ లీవ్ పై వెళ్ళడంతో ఆమె స్థానంలో ఆయనను ఇంఛార్జ్ కార్యదర్శిగా చంద్రమౌళిని నియమించినట్లు అధికారులు తెలిపారు.

## కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి...-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03. కృత్రిమ మేధా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.కృత్రిమ మీద వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణ అంశం పై తీసుకునే చర్యల గురించి నీర్ ఇంటరాక్టివ్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్, రామగిరి, మంథని ,ముత్తారం మండలాల్లో ఉన్న ఆవుల ఆరోగ్య పరిరక్షణకు ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధ ను వినియోగించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో ఉన్న ఆవుల వివరాలు, వాటి యజమాన్య రైతుల వివరాలు సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వులను పరిశీలించి కృత్రిమ మేధను వినియోగిస్తూ ఆవులకు వచ్చే గాలికుంట, లంగ్ ఇన్ఫెక్షన్ మొదలగు రోగాలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందజేయడం ద్వారా ఆవుల సంరక్షణకు బాటిల్ వేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్,మీరు ఇంటరాక్టివ్ సంస్థ సీఈఓ జయశంకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో పని చేస్తున్న దేవులపల్లి రాజేందర్ ఫిట్టర్ కి ముఖ్యమంత్రి చే శ్రమ శక్తి అవార్డు ప్రధానం....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మే 3. అర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో పని చేస్తున్న దేవులపల్లి రాజేందర్ ఫిట్టర్ కి మే డే రోజున హైదరాబాద్ రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రమ శక్తి అవార్డు ప్రధానం చేయడం జరిగినది. సందర్భంగా శ్రమ శక్తి అవార్డు గ్రహిత దేవులపల్లి రాజేందర్ ని అర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో ఘనంగా సన్మానం చేయడం జరిగినది. కార్యక్రమంలో వర్క్ షాప్ డీజీఎం గీతేంద్ర సింగ్ ,పిట్ సెక్రటరీ బలుసు రవి, సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ అనాధాశ్రమం



నార్పల ( జనం రిపోర్టర్ ) : వారికి నార్పల గ్రామస్తులైన వంకదారి దేవేంద్ర వంకదారి కుమారి వారి కుమారుడు వంకదారి కౌశిక్ కుమార్‌వారి కోడలు అయినా వంకదారి వైష్ణవి జయంతి వంకదారి గణేష్‌వీరు ఆశ్రమం దగ్గర కి వచ్చిఉషా మిక్సీనిత్యావసర సరుకులు బియ్యం ఒక ఆయిల్ డబ్బాస్వీట్ లుమిక్సర్‌అనాథ అవ్వ తాత లకోసం తీసుకోని వచ్చారు వీరు వీరి కుటుంబ సభ్యులందరూ ఆశ్రమం దగ్గరికి రావడం చాలా సంతోషంగా ఉంది దేవేంద్రయ్య మీకు చాలా ధన్యవాదములు మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా చెన్నకేశవ అనాధాశ్రమం నుంచి మేము అందరం దేవుని ప్రార్థిస్తున్నాం మానవసేవే మాధవసేవ చెన్నకేశవ అనాధ ఆశ్రమం కురగానపల్లి గ్రామం నార్పల మండలంఅనంతపూర్ జిల్లా

## ఎస్సీ కులాంలు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : 2025- 26 ఆర్థిక సంవత్సరానుకు గాను షెడ్యూల్ కులాలకు వారికి రుణాల మంజూరు కొరకు దరఖాస్తు ఆహ్వానించబడిందని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి శనివారం తెలిపారు.శ్రీయుత వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఏ పీ ఎస్ సిసి లిమిటెడ్, తాడేపల్లి,అమరావతి, వారు ఎస్సీ కార్యాచరణ(ప్రణాళిక 2025 -26)21 సంవత్సరం నుండి 50 సంవత్సరాలు లోపు అర్హత కలిగిన ఎస్సీ కులాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈనెల 13వ తేదీ వరకు ఆన్లైన్ పోర్టల్ ద్వారా అనుమతులు ఇచ్చారన్నారు. అర్హతలులి21 సంవత్సరం నుండి 50 సంవత్సరాల లోపు ఆధార్ కార్డ్ కులధ్రువీకరణ పత్రం పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము రేషన్ కార్డుఆదాయ ధ్రువీకరణ పత్రము పాస్ ఫోర్ట్ సైజు ఫోటో ఫోన్ నెంబర్ ద్వారా నమోదు చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు.

# జనం న్యూస్ కథనానికి స్పందన



జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ఆదాయం చూస్తే లక్షల్లో !!
సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమే...

నార్పల ( జనం రిపోర్టర్ ) : అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రముగా నార్పల మండలానికి చెందిన గూగూడు గ్రామంలో వెలసిన శ్రీ గుగుడు కుల్లాయస్వామి క్షేత్రము ఎంతో ప్రముఖమైనదని అందరికీ తెలిసిందే. కుల్లాయస్వామిని సందర్శించడానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పక్క రాష్ట్రమైన కర్ణాటక నుంచి కూడా భక్తులు వస్తుండటం విశేషం. ఇంతటి ప్రాముఖ్యత గల పుణ్యక్షేత్రములో స్వామి సందర్శనార్థం వచ్చిన భక్తులకు తీవ్ర అసౌకర్యాలు దర్శనమిస్తాయి. ప్రతి గురువారం కుల్లాయస్వామి ఆలయము నందు దూరప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు నిద్ర చేయటానికి వస్తారు. వచ్చిన భక్తులకు తీవ్రమైన అసౌకర్యాల నడుమ నిద్రించి వెళుతున్నామని భక్తులు వాపోతున్నారు. వందలాది మంది భక్తులకు ఆలయ సమీపంలో కేవలం రెండు బాత్రూములు, రెండు మరుగుదొడ్లు ఉన్నవి. ఒకరు బాత్రూమ్ ని వినియోగించుకుంటే 10 రూపాయలు చెల్లించాల్సిందే, అదేమిటని ప్రశ్నిస్తే మేము వేలంపాటలో లక్ష రూపాయలు ప్రభుత్వానికి ఇచ్చినాము, అందుకే పది రూపాయలు తీసుకుంటున్నామని బాత్రూముల అజమాయిషీదారులు భక్తులకు తెలిపారు. దేవాదాయ శాఖ కింద ఉన్న కుల్లాయస్వామికి చక్కెర ముదుపు కిందనే, హుండీ ద్వారా, తలనీలాల తదితర మార్గాల ద్వారా లక్షలాది రూపాయలు ఆదాయం సమకూరుతుందనేది బహిరంగ రహస్యం. వచ్చిన ఆదాయాన్ని సరిగ్గా ఆలయ అభివృద్ధికి, భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి వినియోగించాలి. కానీ ఇక్కడ అభివృద్ధికి బదులు సొంత లాభాపేక్ష, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారి నిర్లక్ష్యం వహించడం, సమస్యలను ఆలయ అధికారి దృష్టికి తీసుకెళ్తే కనీసం చీమకుట్టినట్లైనా ఉండకపోవడం గమనార్హం. కేవలం మొహరం ఉత్సవాలలో మాత్రమే గూగూడు లోని కొత్త బావికి ఎదురుగా ఉన్న బాత్రూములను మరియు మరుగుదొడ్లను వినియోగిస్తుండటం విశేషం. నిరంతరం ఈ బాత్రూములను మరుగుదొడ్లను భక్తుల సౌకర్యార్థం వినియోగిస్తే కొంతవరకు భక్తులకు మేలు కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కనీసం ఇప్పటికైనా ఆలయ అధికారి, ఆలయ సభ్యులు స్వామివారి సందర్శనానికి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలని కల్పించాలని భక్తుల కోరారు.

నార్పల జనం న్యూస్: శనివారం రోజున ఆదాయం చూస్తే లక్షల్లో సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమేలి అను శీర్షికలో శ్రీ గూగూడు కుల్లాయ స్వామి ఆలయ పరిధిలోని జరుగుతున్న పరిణామాల పైన ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన ఆలయ అధికారి శోభారాణి భక్తుల సౌకర్యార్థమై కొత్త భావి దగ్గర నిర్మించిన బాత్రూములు మరియు మరుగుదొడ్లకు చెందిన మరమ్మత్తులను ప్రారంభించామని, అతి తొందరలోనే వాటిని ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే రాబోవు మొహరం బ్రహ్మోత్సవాలకు ముందే భక్తులకు మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి లోటుపాట్లు తగిన చర్యలను తీసుకుంటామని తెలిపారు.



## ములుకుదురులో వక్ఫ్ బోర్డు వ్యతిరేకంగా ర్యాలీ..




పొన్నూరు మే 3. జనం రిపోర్టర్:ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనల మేరకు గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో వక్ఫ్ సవరణ చట్టంబి2025 కు వ్యతిరేకంగా వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా , సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ప్రదర్శన జరిగినది. వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పొన్నూరు నియోజకవర్గంకన్వీనర్ మహమ్మద్ ఖాసిం మాట్లాడుతూ ముస్లింల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా బిజెపి బూర్జువా పార్టీలు తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.వక్ఫ్ కోర్టు చట్ట సవరణ నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ నాయకులు షేక్ గౌస్ , వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ,సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ముత్యాలమ్మ జాతర పనులకు శ్రీకారం.



మొగల్తూరు, ఏప్రిల్ 03జనం రిపోర్టర్: ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే తీర ప్రాంత ప్రజల ఆరాధ్యదేవత ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈనెల 4 వ తేదిన అమ్మవారి జాతరకు సంబందించి ఉదయం జాతర మహోత్సవాలకు పందిర రాడ్డు వేసి సాయంత్రం ఆలయం వద్ద ప్రత్యేక పూరిపాక వేసి అమ్మవారిని నిలబెడతారు. ఈనెల 7వ తేదిన అమ్మవారి అఖండ జ్యోతిని గ్రామ కరణం కుటుంబీకులయిన చెన్నప్రగడ వంశస్థులు వెలిగించడంతో జాతర ప్రారంభమవుతుంది. 8వ తేది నుండి అమ్మవారి ఆలయ పరిధి వారతిప్ప, ముత్యాలపల్లి, కొత్తోట, మోడి గ్రామాల్లో జూన్ 8వ తేది వరకూ ఇంటింటికి అమ్మవారిని తీసుకువెళ్ళతారు. నెలరోజులు పైబడి నిర్వహించే జాతరకు సంబందించిన ఏర్పాట్లుకు కార్యచరణ రూపొందించారు. జూన్ 9వ తేది రాత్రి అమ్మవారి జాతరను అత్యంతవైభవోపేతంగా నిర్వహించడంతో పాటు జూన్14న ఆలయం వద్ద అఖండ అన్న సమారాధనతో జాతర ముగియనుంది. ఈజాతర మహోత్సవాల్లో అన్ని సామాజిక వర్గాలు మమేకమవ్వడం ఆనవాయితీ. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి ఈజాతర మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకునేందకు లక్షలాది మంది భక్తులు ప్రత్యేకంగా తరలివస్తుంటారు. జాతరకు సంబందించి నాలుగు గ్రామాల్లోనూ భారీ స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయడంతో పాటు కళ్ళు మిరిమిట్లు కలిగేలా విద్యుత్ దీపాలంకరణలు చేయనున్నారు. ఈనెల 25వ తేది నుండి జూన్ 8వ తేది వరకూ ఆలయం వద్ద నిత్యం రెండు భారీ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి జాతరలో అన్ని సామాజిక వర్గాలు మమేకమై వారి సంప్రదాయాలు కొనసాగించడం ఈఅమ్మవారి జాతర ప్రత్యేకత.

## వివిఐటియూలో
## " ఎన్.సి.సి బాలికల " వార్షిక శిక్షణ శిబిరం




పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : 10ఏ గర్ల్స్ బెటాలియన్ ఎన్సిసి, గుంటూరు గ్రూప్ 8వ వార్షిక శిక్షణ శిబిరం వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ నందు ప్రారంభమయినది. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ ఎస్.వి.ఎస్ సుదర్శన్, ఏవో మేజర్ అవినాసీ పట్వల్



పర్యవేక్షణలో 10 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో 10ఏ బెటాలియన్ గుంటూరు గ్రూప్ లోని వివిధ విద్యాసంస్థలకు చెందిన 426 బాలికలు ఈ వార్షిక శిక్షణ శిబిరం నందు పాల్గొన్నారు. విద్యార్థులకు సైనిక సూత్రాలు, క్రమశిక్షణ, నాయకత్వం మరియు మైత్రి పెంపొందిచే నైపుణ్యాల పెరుగుదల లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఎన్.సి.సిలో శిక్షణ పొందే విద్యార్థులక ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనీ, శిక్షణలో నేర్చుకునే ప్రతి అంశము క్యాడెట్ల ఉన్నతికి తొడ్పడుతుందని కర్నల్ ఎస్.వి.ఎస్ సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమములో వివిఐటియూ ఎన్.సి.సి అఫీసర్ డా? ఎ. శ్రీవాణి, గుంటూరు ఎన్.సి.సి బెటాలియన్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

## సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండలంలోని పాము రెడ్డి పల్లి గ్రామంలో 139వ మేడే సందర్భంగా సిపిఎం శనివారం జండా ఆవిష్కరణ చేశారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జిఎస్ గోపి మండల నాయకులు బి వెంకటేష్ . ఆర్యన్ రమేష్ శంకర్ మాట్లాడుతూ మే డే కేవలం సెలవు దినం కాదు కార్మికుల శ్రమ గౌరవాన్ని ఐక్యతను సామాజిక న్యాయాన్ని గుర్తు చేసే జెండా హే మార్కెట్ స్క్వేర్స్ లో రక్తంతో రాసిన చరిత్ర నుండి భారతదేశ విధుల్లో నినాదించే కార్మిక గొంతుల వరకు మేడే కార్మికుల పోరాట స్ఫూర్తిని రగిలించింది 1886 మే1 అమెరికా దేశంలోని చికాగో ప్రాంతంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న సందర్భంలో పాలకులు జరిపిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు చనిపోయిన రక్తంతో గూడిన గుడ్డను ఎర్రజెండాగా రూపం తరం చేసుకొని ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచ దేశాల్లో మే ఒకటిన ఎర్రజెండాలు ఎగర వేయడం జరుగుతుంది ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మికుల పోరాటాలు జరుగుతున్నాయి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకుండా ప్రయత్నాలు మన దేశంలో జరుగుతున్న కనుక కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కోసం భారతదేశంలో కూడా అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర ఎర్రజెండాలకు మాత్రమే ఉంది ఈ కార్యక్రమంలోపార్టీ కార్యకర్తలు చికాగో అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని కార్మిక పోరాటాలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి మోహన్ నాయకులు ఎం రాజు చంటి నాగరాజు అశోక్ రాకేష్ శివకాంత్ తరుణ్ బాలకృష్ణ వెంకటేష్ చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి పట్టుకొమ్మలు పార్టీ కార్యకర్తలు, నాయకులే
# ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాను ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి మండలం మేము ( జనం రిపోర్టర్ ) : ప్రజలలో ఉంటూ పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు కల్పిస్తామన్న ఏ రాజకీయ పార్టీకైనా సంస్థాగత నిర్మాణమే ముఖ్యమని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమని గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారుహనుమకొండ హంటర్ రోడ్డు లోని గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, వరంగల్ జిల్లా పిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ మహమ్మద్ అమీర్ అలీ ఖాన్ మేడి రవిచంద్ర హనుమకొండ పిసిసి పరిశీలకులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, మక్సుద్ అహ్మద్ పాల్గొన్నారుఈ సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు.అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు.నాయకులైనా,కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో,కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా,నామినేటెడ్ గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారుకాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే నాయకుల చుట్టూ తిరిగే వారికీ కాకుండా... ప్రజలలో ఉంటూ పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు ఇవ్వాలని అన్నారు. పార్టీలోకి ముందు వచ్చామా, వెనక వచ్చామా అన్నది ముఖ్యం కాదని, పది మందిని కదిలించి.... పది ఓట్లు వేయించే వారే ముఖ్యమని




స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో అన్ని రకాలుగా ఉన్నప్పుడే ముందుకు వెళ్ళగలమని తెలిపారు. పార్టీకి నమ్మకంగా పని చేయడంతో పాటు ప్రజల కష్టసుఖలలో పాలు పంచుకోవాలి, పది రూపాయలు ఖర్చు పెట్టగలగాలి అప్పుడే రాజకీయాలలో ముందుకు వెళ్ళగలమని తెలిపారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజా మద్దతు బలంగా ఉందని, ఆ మద్దతును కాపాడుకోవాలంటే ప్రజల్లో విశ్వసం కలిగించే వ్యక్తులకు అవకాశాలు ఇవ్వాలని తెలిపారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, చుట్టపు చూపులా వచ్చిపోతే ప్రజలు నమ్మరని అన్నారు. పిసిసి మార్గదర్శల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో 100శాతం నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశాలు దక్కుతాయాన్ని వెల్లడించారు. రాష్ట్రం ఇప్పుడు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, ఇప్పటికే స్తొమతకు మించి కేసీఆర్ అప్పులు చేశాడాని అన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆరఎస్, బీజేపీ పార్టీలు తీవ్రమైన దాడి చేస్తున్నాయని దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతా ఒక్కటే అనే నినాదంతో ముందుకు వెళ్లాలని అప్పుడే ప్రత్యర్థిని దెబ్బకోట్టగలమని పేర్కొన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయడమే మన ప్రధాన లక్ష్యమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు పులి అనిల్ కుమార్, పీసీసీ సభ్యులు నమ్మిండ్ల శ్రీనివాస్, ఎఐసిసి యూత్ కాంగ్రెస్ నాయకురాలు తకెల్లపల్లి సాగరిక రావు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా మండల, డివిజన్, గ్రామ అధ్యక్షులు, సీనియర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పాలకుల వైఫల్యంతో యువశక్తి నిర్వీర్యం: ఏఐవైఎఫ్




వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : దేశం, రాష్ట్రంలో పాలకుల వైఫల్యంతో విలువైన యువశక్తి నిర్వీర్యం అవుతోందని ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కార్యాలయం వద్ద ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం జరిపారు. రమేష్ ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఇంచార్జ్ రమేష్ తో పాటు జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఎండి కుతుబ్ మాట్లాడుతూ.. దేశంలో అత్యధికంగా యువకులు ఉన్నా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించి దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయటంలో పాలకులు విఫలమయ్యారన్నారు. బిజెపి అధికారంలోకొచ్చి 11 ఏళ్లు అయిందన్నారు. తొలిసారి అధికారం లోకి రావడానికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నరేంద్ర మోడీ ఆశ చూపి నిరుద్యోగులతో ఓట్లు వేయించుకొని ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేశారన్నారు. స్వయం ఉపాధికి యువత సిద్ధంగా ఉన్న,యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకు రుణాలను ఇప్పించడం లేదన్నారు. ఉద్యోగ ఉపాధి లేక నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతున్నారన్నారు.ఈ వైపల్యం నుంచి యువత దృష్టిని మళ్లించేందుకు బిజెపి మతం, దేశభక్తి ముసుగులో రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలైనా54 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని సుమారు రెండు లక్షల ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఏఐవైఎఫ్ యువతకు ఉద్యోగం ఉపాధి కోసం పోరాడుతోందని,మతం, మూఢనమ్మకాలపై చైతన్యం కలిగించేందుకునిరంతరం కృషి చేస్తుందన్నారు. యువత ఏఐవైఎఫ్ లో చేరి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ప్రధాన కార్యదర్శి కుతుబ్, నేతలు మహబూబ్, శ్రీకాంత్, చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు
## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు




గుడిబండ ( జనం రిపోర్టర్ ) : మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు జన్మదిన వేడుకలు సందర్భంగా నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో బాగుండాలని వారికి మంచి ఉన్నతమైన పదవులు పొంది మడకశిర నియోజకవర్గం ప్రజలకు మెరుగైన సేవ చేసే అవకాశం కల్పించాలని హీరేతుర్పి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్,సత్యనారాయణ ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

## మే 20న. సార్వత్రిక సమ్మె లో సింగరేణి కార్మికులు
## పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి
## సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03. మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను అమ్మకానికి పెట్టిందని బొగ్గు పరిశ్రమను సజీవంగా సమాధి చేస్తుందని, సింగరేణిలో కొత్త బావులకు అనుమతించకుండా కట్టడి చేస్తున్నదని,బొగ్గుకు రేటును పెంచుకోకుండా అడ్డుపడుతుందని ప్రవేటు ఆధానిల బొగ్గును, అధిక ధరకు కొనుగోలు చేస్తున్నదని అంబానీ,ఆదాని లాంటి మోడీ మిత్రులకు దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నదని, ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడుల ను తీసుకు వచ్చిందని, బొగ్గు పరిశ్రమ రక్షణ కోసం సింగరేణి బొగ్గు గనులను కాపాడుకునేందుకు మే 20న. దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి గని కార్మికులు పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.గోదావరిఖని హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో జరిగిన సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశంలో హెచ్ ఎం ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టీ ఎస్ యు ఎస్. రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, ఏ ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు జి రాములు, టి ఎన్ టి యు సి. రాష్ట్ర నాయకులు ఏడుకొండలు... మాట్లాడుతూ 10 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పరిశ్రమల రక్షణకోసం, ఉద్యోగ భద్రతకోసం,అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమానవేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న. జరుగు సార్వత్రిక సమ్మెకు లో సింగరేణి కార్మికులు పాల్గొన విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమ్మె పిలుపులో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక భాగస్వామిగా ఉందని మే 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం సింగరేణి కార్మికులకు ఉందని గుర్తు చేశారు.సార్వత్రిక సమ్మెలో పిలుపులో ఏఐటియుసి, ఐఎన్టీయూసీలు భాగస్వాములుగా ఉన్నందున సింగరేణిగని కార్మికుల ను భాగస్వాములను చేసేందుకు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీలు ముందుకు రావాలని అన్నికార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెను విజయవంతం చేసేందుకు పూనుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు జక్కుల నారాయణ, ఈ నరేష్, సారయ్య, ఎం రాయమల్లు, కుమారస్వామి,ఐ రాజేశం, జి మల్లేశం, ప్రసాద్ రెడ్డి, ఎస్ రవీందర్, రాజిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## : ఇండియన్ ఆర్మీలో సెలెక్ట్ అయినా: సి.చిన్న



( జనం రిపోర్టర్ ) : అనంతపురం ఇండియన్ ఆర్మీలో సెలెక్ట్ అయిన సి. చిన్న బ్రేవ్ వారియర్స్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ.. తన అకాడమీలో కోచింగ్ తీసుకున్నటు వంటి కత్రిమల గ్రామం,పామిడి మండలం, అనంతపురం జిల్లా కు చెందిన సి.చిన్న గత రెండు సంవత్సరాల నుంచి రాత పరీక్షకు మరియు దేహ దారుఢ్యం పరీక్షకు శిక్షణ తీసుకున్నాడురాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గత ఏడాది సెప్టెంబర్ 2024 కడపలో మునిసిపల్ గ్రౌండ్లో నిర్వహించినటువంటి దేహదారుఢ్యం పరీక్షల్లో కూడా ఉత్తీర్ణత సాధించి సెకండ్ మెరిట్ లిస్టులో 2 ఏప్రిల్ 2025 ఇండియన్ ఆర్మీ వెబ్సైట్లో రిజల్ట్స్ రావడం జరిగింది,అడ్మిట్ కార్డు నెంబర్ 102581 ఈ విద్యార్థి కి మరియు ఈ విద్యార్థి తల్లిదండ్రులకి అభినందనలు తెలియజేస్తున్నాను.

## జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న గొల్ల పెల్లి నరేష్




చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : సమాజంలో తాను అందిస్తున్న సేవా కార్యక్రమాలకు గాను యంగ్ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ వారి తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాల పట్నం గ్రామానికీ చెందిన సామాజిక సేవకులు , బ్లడ్ డొనేషన్ మోటి వేటర్ గొల్ల పెల్లి నరేష్ కు జాతీయ యంగ్ ఇండియన్ సేవా పురస్కారం అందచేశారు. ఈ అవార్డును నెహ్రూఆడిటోరియం, హైద్రాబాద్ లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐ .ఏ .ఎస్ . వారి చేతులమీదుగాఅందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ %ఆ% ప్రెసిడెంట్ జే.బాలు, సంస్థ సభ్యులు నరేష్ చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని అభినందించారు. ప్రతి ఒక్కరు సామజిక బాధ్యత కలిగి ఉంటూ,వివిధ సేవా కార్యక్రమాలలో యువత పాల్గొనాలని కోరుతూ అవార్డ్ తీసుకున్న సందర్భం లో గొల్ల పెల్లి నరేష్ హర్షం వ్యక్తం చేశారు.

## శంకర్‌పల్లి మండల కురుమ సంఘం
## నూతన అధ్యక్షునిగా బండమీది వెంకటయ్య



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మండలం నూతన కమిటీ అధ్యక్షునిగా బండమీది వెంకటయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కురుమలు ఐక్యంగా ఉండి ఏక తాటికి రావాలని పిలుపునిచ్చారు. మండల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ గ్రామాల కురుమ సంఘం సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం హక్కులు గురించి అందరూ పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు నరసింహులు, బిజెపి మండల అధ్యక్షురాలు లీలావతి భయానంద్, మోకిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యం, మాజీ ఎంపీపీ నర్సింలు, వైస్ ఎంపీపీ వెంకటేష్, పిల్లిగుండ్ల ఉప సర్పంచ్ ఐలయ్య, కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మైపాల్, చందిప్ప మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒగ్గు మల్లేష్, జొన్నాడ మాజీ సర్పంచ్ ఐలయ్య, మాసానిగూడ మాజీ సర్పంచ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్రికెట్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలి



నందలూరు ( జనం రిపోర్టర్ ) : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లె లోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ క్యాంపును అందరు వినియోగించుకోవాలని సి ఏ వై డి (క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైయస్సార్ డిస్ట్రిక్ట్) కి చెందిన సి డి ఓ ఖాజా మొహిద్దిన్, బీసీసీఐ వీడియో ఎనలిస్ట్ రెహ్మాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు క్రికెట్ కోచింగ్ సబ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ సెంటర్ లోని కోచ్ లు చెప్పిన విధంగా మెళు కువలు నేర్చుకొని భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయికి ఎదగాలని తెలిపారు. సమ్మర్ క్యాంప్ రెగ్యులర్ గా కోచ్ లు చెప్పిన టైమ్ ను పాటించి బాగా ప్రాక్టీస్ చేసి మంచి క్రీడాకారుగా ఎదగాలని తెలిపారు. ఇటీవల కడప జిల్లా నుండి శ్రీ చరణీ ఇండియా జట్టుకు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఇంకా ఎక్కువమంది మహిళా క్రికెటర్లు క్రికెట్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు సబ్ సెంటర్ హెడ్ కోచ్ గయాజ్ , అసిస్టెంట్ కోచ్ ఫిరోజ్ ఖాన్ లోడి, ట్రైనర్ శివ కోటి, గ్రౌండ్స్ మెన్ హరి కృష్ణ, సబ్ సెంటర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో వెలగని వీధి దీపాలు
## మూలమల్ల మూడో వార్డులో అంధకారం
## పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ




ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని మూలమల గ్రామంలోని మూడో వార్డులో గత పది రోజుల నుండి అధికారుల నిర్లక్ష్యంతో వీధి దీపాలు వెలగడం లేదు. పది రోజులుగా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆరోపించారు. గ్రామంలోని మూడో వార్డులో పూర్తిగా చీకట్లోకి వెళ్ళింది. గ్రామ ప్రత్యేక అధికారి పంచాయతీ సెక్రెటరీ ఈ విషయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకపోతే సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.

## వోపా ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి నియోజకవర్గ వోపా ఆధ్వర్యంలో స్థానిక చొప్పదండి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తాలో చలివేంద్రన్ని వోపా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వోపా జిల్లా ప్రధానకార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య పాల్గొన్నారు.వోపా ఆధ్వర్యంలో ప్రస్తుత రాష్ట్ర కన్వీనరు వేములవాడ ద్రోణాచారి, కోకన్వీనర్ కట్ట విష్ణువర్ధన్ మొట్టమొదట చలివేంద్రాలను ప్రారంభించారు. వారి సలహా మేరకు వాటిని కొనిసాగిస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే అన్ని చలివేంద్రాలకు మొదటి నుండి సహకరించడంతో పాటు చొప్పదండి నియోజకవర్గానికి కూడా వోపా రాష్ట్ర కోకన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్ పదివేల రూపాయలు(రూ. 10000) ఆర్థిక సహాయాన్ని విరాళంగా ఇస్తూ మానవాలి దాహం తీర్చడంలో వారి యొక్క మంచి హృదయాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో వోపా చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు లక్షణాచారి గౌరవ అధ్యక్షులు సామనపెల్లి శంకరయ్య,ముఖ్య సలహాదారు, గాలిపెల్లి బ్రహ్మానందం,ప్రధాన కార్యదర్శి మహేష్,ఆర్థిక కార్యదర్శి గోవులకొండ శ్రీనివాస్,ఆదిశేషాచారి, ఈదులాయి నాగభూషణం,గోవులకొండ అనీల్ వడ్లూరి బ్రహ్మానందం గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనంతను కలిసిన శింగనమల మండల వైసీపీ నాయకులు



సింగనమల( జనం రిపోర్టర్ ) :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి గారిని శనివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వైయస్సార్సీపీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు నూరు మహమ్మద్, వైసిపి నాయకులు బండి శ్రీనివాసులు, వైయస్సార్ సిపి జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహ సభ్యుడు జెల్లీ గోపి యాదవ్, పీజీ నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంలో అన్ని సమస్యలే
## శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ
## మాజీ అధ్యక్షులు అరిగెల సౌమిత్రి చంద్రనాథ్



నందలూరు, ( జనం రిపోర్టర్ ) : ఉమ్మడి కడప జిల్లా లో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం లోని సమస్యలతో భక్తులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ అధ్యక్షులు అరిగెల సౌమిత్రి చంద్రనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఈ ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం లో విలీనం కాబడింది అని, అయితే ఇప్పుడు సౌమ్యనాథ ఆలయ నిర్వహణ లోప భూయిష్టంగా ఉందన్న విమర్శలు ఆలయానికి వచ్చిన భక్తుల నుంచి వస్తున్నాయి అని అన్నారు. ఆలయ ఉత్తర ప్రహరీ గోడ కూలిపోతే ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని అన్నారు. ఆలయంలో అపరిశుభ్రత తాండవిస్తోందని, పాములు సం చరిస్తున్నాయని, భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఆలయంలో ఎక్కడ చెత్త అక్కడే ఉండడంవల్ల దుర్గంధం వెదజల్లుతోందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల వల్ల భక్తులు పలు రకాల ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి శనివారం ఉభయ కడప జిల్లాల నుంచి కాకుండా ఇతర జిల్లాలనుంచి కూడా భక్తులు విశేష సంఖ్యలు తరలివస్తున్నారు. ఇందుకు ప్రధానంగా ఆలయంలో 108 ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని ప్రగాఢ విశ్వాసం భక్తుల్లో నెలకొని ఉందని అన్నారు. కానీ భక్తులకు సరైన రీతిలో సదుపాయాలు లేవని, ఆలయ ప్రాంగణంలో ఉన్న పవిత్రమైన స్వామివారి కోనేరులో నీళ్లు పాచిపెట్టి అధ్వాన్నంగా ఉందని అన్నారు . ప్రతి శనివారం వందలాది మంది భక్తులకు అన్నప్రసాదాలను ఆలయ ప్రాంగణంలో అందజేసే విధానం గతంలో కొనసాగిందని అన్నారు. నేడు ఆ విధానం కనుమరుగు కావడంతో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టి డి ఈఓ, జే ఈ ఓ లు ఒకసారి సౌమ్యనాథ ఆలయము సందర్శిస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని, ఇది మా విన్నపం అని తెలియజేశారు. కేంద్ర పురావశాఖ, తిరుమల తిరుపతి దేవస్థానం సమన్వయంతో ఆలయ అభివృద్ధికి, అన్నప్రసాదాల పంపిణీ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రముఖ సిద్ధ సమాధి
## యోగ శిక్షకులు (గురూజీ) సుధాజీ షష్టిపూర్తి వేడుకలు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 03. ప్రముఖ సిద్ధ సమాధి యోగ శిక్షకులు (గురూజీ) సుధాజీ షష్టిపూర్తి వేడుక శనివారం నాడు గోదావరిఖని పట్టణంలోని మాతంగి కాంప్లెక్స్ యోగ కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ షష్టిపూర్తి వేడుకకు హాజరైన గురూజీ కుటుంబ సభ్యులతో పాటు యోగ కేంద్రం, శిక్షకులు, సభ్యులు, శిష్యులు, సహచరులు, సన్నిహితులు తదితర శ్రేయోభిలాషులు గురూజీ దంపతులను శాలువాలు, జ్ఞాపకాలతో సత్కరించి, ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యోగా కేంద్రంలో పూజ, హోమం క్రతువును కూడా నిర్వహించారు.రామగుండం నియోజకవర్గం ప్రెస్ క్లబ్ ప్రత్యేక శుభాకాంక్షలు... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వేలాది మందికి యోగ శిక్షణ ద్వారా ఆయురారోగ్యాన్ని ఇవ్వడమే కాక, తన శిష్యులను ఎందరినో యోగ శిక్షకులుగా తీర్చిదిద్దిన గురూజీ షష్టిపూర్తిని పురస్కరించుకొని, పుణ్య దంపతులైన వీరు నిండు నూరేళు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రామగుండం నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిల్లి రాజమౌళి, కార్యవర్గం, సభ్యులు ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

## సుబ్రహ్మణ్య స్వామికి షష్టి పూజలు



నందలూరు, ( జనం రిపోర్టర్ ) : నందలూరు రైల్వే కేంద్రం లోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శనివారం షష్టి సందర్భంగా ఆలయ అర్చకులు సరసా రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకము, అర్చన, ప్రత్యేక అలంకరణ జరిగినది. ఈ నేపథ్యంలో భక్తులు సుబ్రహ్మణ్య స్వామికి పాలతో అభిషేకం చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖదీరు,గండికోట చిన్న సుబ్బరాయుడు,శ్రీనివాసులు, కొట్టే శ్రీహరి,గంగాదేవి, సులోచన, నాగలక్ష్మి,దానమ్మ, సాయిచేతన్, అరిగేల రవిబాబు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.!



చాట్రాయి, ( జనం రిపోర్టర్ ) : ఏలూరు జిల్లా చాట్రాయి మండలం గ్రామీణ శ్రామికులకు సుస్థిర జీవన ఉపాధి, సాంఘిక భద్రతకు భరోసా కోరుతూ ఆంధ్రప్రదేశ్ వృత్తిదారుల యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ అనూష , అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి డి.పుల్లారావు సంయుక్తంగా చాట్రాయి ఎంపీడీవో మహాలక్ష్మి వారికి ఆంధ్రప్రదేశ్లో అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం అర్జీ సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీ వి వి యు, జిల్లా కార్యదర్శి ఎ అనూష, అయ్యార్లా జిల్లా కార్యదర్శి డి పుల్లారావులు మాట్లాడుతూ రోజువారి కూలీలుగా జీవిస్తున్న ప్రజలు ప్రభుత్వ దృష్టిలో లబ్ధి దారులుగానే మిగిలి పోతు న్నారని,వారికి వ్యవసాయ రంగంలో కూలి పనులు కూడా కరువు అవుతున్నాయని, పొట్ట చేత పట్టుకుని పట్టణాలకు వలస పోవడం తప్ప గత్యంతరం లేని పరిస్థితిలో వలసలు నివారించ దానికి కోట్ల రూపాయల నిధులతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం " వలసలు ఆపటానికి ఆకలి తీర్చడానికి ఏమాత్రం ఉపయోగ పడటం లేదని అన్నారు. కుటుంబం లో ముగ్గురు నలుగురు పని చేసే వారు ఉన్నా 100 పని దినాలకు అతి తక్కువ వేతనాలకు పరి మితం చేసి, అవి కూడా అరకొరగా అందటం వల్ల ఆ చట్టం ఎప్పుడో నీరుగారిపోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయము లో పట్టణాల్లో ఇటువంటి భద్రత లేకపోవడంతో పని కోసం వలస వెళ్లడానికి కూడా భయపడు తున్నారని అన్నారు. గత 20 సంవత్సరాలుగా కూలీలు, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు చేసిన పోరాటాల వల్ల 2008లో అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రత చట్టం వచ్చిందని, దాన్ని 2020లో "అసంఘటితరంగ కార్మికుల భద్రత కోడ్ "లో చేర్చార ని, ఇది ఎప్పటికీ అమలవుతుందో తెలియటం లేదని, ఆంధ్రప్రదేశ్లో వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈ కోడ్ను అమలు చేయడం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వ్యవసాయ కూలీలకు తగిన సంపాదన లేకపోవటం వలన, రోజు రోజుకు ఆకాశానంటుతున్న నిత్యవసరాల సరుకుల ధరలతో ఆహారం, వైద్యం, ఇతర అవసరాలు ఎలా తీర్చుకోవాలో అర్థం గాని అగమ్య గోచరంలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని డి పుల్లారావుఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టం కార్మికుల హక్కు దానిని కచ్చితంగా అమలు చేయాలనీ, జాబు కార్డు కుటుంబానికి కాకుండా ప్రతి వర్కర్ కు ఇవ్వాలని,సంవత్సరానికి 200 పని దినాలు, రోజుకు 800 వేతనం చెల్లించాలని, పనిచేసే ప్రాంతంలో సేద తీరడానికి నీడ,తాగు నీరు, ప్రథమ చికిత్స బాక్సు, పిల్లలకోసం ఆయా, తప్పనిసరిగా ఏర్పాటు చేయాలనీ, జాతీయ ఉపాధి పనులు కూలీలతోనే చేయించాలి. వారంలోపు వేతనాలు చెల్లించాలి, ఆలస్యం అయితే అపరాధ రుసుముతో చెల్లించాలి. మొబైల్ ద్వారా మాస్టర్ వేయడం రద్దు చేయాలి. శ్రమ శక్తి సంఘాలను సంఘానికి ఒక మేట్ పద్ధతి పునరుద్ధరించాలని,సంవత్స రానికి ఒకసారి పనిముట్లు ఇవ్వాలని,వేతనంతో పాటు పనిముట్లు పదునుకు బత్యం ఇవ్వాలని,వడదెబ్బ ఇతర ప్రమాదాలు సంభవిస్తే వెంటనే ఉచిత వైద్య సౌకర్యంతో పాటు పనికి వెళ్ళని రోజులకు వేతనాలు ఇవ్వాలని,మరణాలు సంభవించిన పని చేయలేని స్థితికి వెళ్లిన నష్టపరిహారం 10 లక్షల రూపాయ లు ఇవ్వాలి.బంజరు భూములు అభివృద్ధి చేసి ఫలసాయం చెట్లు పెంచా లని,ఎస్సీ ఎస్టీ మరియు ఇతర అసైన్మెంట్ భూములు అభివృద్ధి చేయాలని తదితర డిమాండ్లు సాధన కోసం అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం (అయ్యర్లా) ఆంధ్రప్రదేశ్ వృత్తిదారుల యూనియన్ కలిసి పని చేస్తాయని ఎ అనూష, డి పుల్లారావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ లాజరు ప్రభాకరావు తదితరులు పాల్గొన్నారు.

## తరిమెల వంశి గోకుల్ రెడ్డి ను కలిసిన



శింగనమల మండల వైసీపీ,నాయకులు ( జనం రిపోర్టర్ ) : వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మండల రాజకీయాలపై పార్టీ బలోపేతంపై కాసేపు వారితో శింగనమల వైసీపీ నాయకులు తో చర్చించారు . మండల నాయకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు గుర్తింపు ఉంటుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు నూరు మహమ్మద్, వైసిపి నాయకులు బండి శ్రీనివాసులు, వైయస్సార్ సిపి జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహ సభ్యుడు జెల్లీ గోపి యాదవ్, పీజీ నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..



**హైదరాబాద్, :**ఖమ్మం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రోడ్లు, డ్రైనేజ్ లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమీషనర్ అభివృద్ధి కార్యక్రమాలు ఇచ్చినప్పటికీ పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టండి అని కోరారు. నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వండని సూచించారు. నిర్మాణం సరిగ్గా జరగకపోతే పందులు, ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాలు ఎవరైనా శుభ్రం చేయించుకోవాలి, లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేయండని ఆదేశించారు. రెండు మూడు నోటీసులకు స్పందించకపోతే ఆ స్థలం నగర పాలక సంస్థ పరిధిలోకి వెళ్తుంది ఆ తర్వాత మీరు ఏమి చేయలేరన్నారు. కమీషనర్ ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలి అని ఆదేశించారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారులు నేను చేయగలుగుతా కానీ, డివిజన్ లలో మీరే చూసుకోవాలి.. అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు, మీరు నాకు ఓటు వేయకపోయినా ఫర్వాలేదు.. నచ్చితే ఓటు వేసి గెలిపించండి, లేదా ఓడించండి. మీ మనసు గెలుచుకుంటే మమ్మల్ని గెలవకుండా ఎవరు ఆపలేరని అన్నారు. నేను గెలిచిన నాటి నుంచి ఎవరి గురించి కూడా నేను పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయలేదు, చేయను కూడ.. ఆర్డీఓ, కమీషనర్ లు మాస్టర్ ప్లాన్ ప్రకారం పని చేసుకుంటూ వెళ్ళండి.. రోడ్లను ఆక్రమించి ఉండేవారిని ఇబ్బంది పెట్టొద్దు, వారికి ఊరి బయట ఇళ్ల స్థలాలు ఇవ్వండి, వారికి ఇల్లు ఇవ్వండి.. రైల్వే స్టేషన్ రోడ్, పొట్టి శ్రీరాములు రోడ్డు చాలా ఇరుకుగా ఉంది వాటిని వెడల్పు చేయాలి.. ఓట్లు వేపించుకునే వారు కానీ, ఓట్లు వేయాలి అనుకునేవారు కానీ సక్రమంగా పని చేస్తే మీకే ఓటు వేస్తారు ప్రజలు అని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## అమెరికా సీఐఏలో భారీగా ఉద్యోగాల కోత




హైదరాబాద్ : అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం భారీ ఎత్తున ఉద్యోగాల్లో కోత విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇందులోభాగంగా యూఎస్ ప్రభుత్వం తాజాగా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో సంస్కరణలకు సిద్ధమైంది. ఏజెన్సీలోని 1200 మంది ఉద్యోగులను తొలగించడానికి కసరత్తు జరుగుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఇదే పంథాలో మరికొన్ని ఏజెన్సీలలోనూ వేలాది ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని వెల్లడించాయి. అయితే ఈ నివేదికలపై సీఐఏ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో స్పందించాల్సి ఉంది. సీఐఏలోని ప్రణాళికాబద్ధమైన కోతల గురించి అమెరికా ప్రభుత్వం చట్టసభ సభ్యులకు తెలియజేసినట్లు సమాచారం. ఏజెన్సీలో ఇకపై నియామకాల తగ్గింపునకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఏజెన్సీలో కొత్త శక్తిని నింపడానికి.. మరింత మెరుగ్గా మార్చడానికి చేపట్టిన సమగ్ర వ్యూహంలో భాగంగా కొన్ని మార్పులు చేస్తున్నట్లు సీఐఏ ప్రతినిధి రాట్క్లిఫ్ తెలిపారు. తన నేతృత్వంలో సీఐఏ వ్యక్తిగత పక్షపాతాలు లేకుండా.. నిష్పాక్షికంగా పని చేస్తోందన్నారు. ఎంత కష్టమైనప్పటికీ తాము ప్రపంచంలో ఎవరూ వెళ్లలేని ప్రదేశాలకు వెళ్లి.. ప్రతి మూలలోని నిఘా సమాచారాన్ని సేకరిస్తామన్నారు.

## రేషన్ కార్డు లబ్దిదారులకు బిగ్ అప్డేట్

**– ప్రభుత్వ తాజా నిర్ణయం..!!**



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ పైన స్పష్టత ఇచ్చింది. ఎంతో కాలంగా కార్డుల్లో పేర్లు మార్పు.. కొత్తగా చేర్పుల పైన లబ్ది దారులు వేచి చూస్తున్నారు. ఈ అంశం పైన పౌర సరఫరాల శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఇప్పటికే దరఖాస్తు చేసు కున్న వారికి కొత్త కార్డుల జారీ పైన స్పష్టత ఇచ్చింది. అదే విధంగా కొత్తగా రేషన్ లబ్ది దారులకు సన్న బియ్యం పంపిణీ మొదలైంది. ఇదే సమయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల పైన తాజాగా స్పష్టత ఇచ్చింది. కొత్తగా 11 లక్షల మంది రేషన్ లబ్దిదారులుగా అర్హత పొందారు. వీరి చేరికతో రాష్ట్రంలో రేషన్ లబ్దిదారుల సంఖ్య 2.93 కోట్లకు చేరింది. పరిశీలన చేసి అర్హులైన వారికి కొత్త కార్డులు జారీ చేసింది. తాజా గణాంకాల ప్రకారం 31,084 కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులు మంజూరయ్యాయి. వీటి ద్వారా 93,584 మంది సభ్యులు లబ్ధిదారులుగా గుర్తింపు పొందారు. పాత కార్డుల్లో అదనంగా 10,12,199 మంది పేర్లు చేరాయి. ఈ మేరకు అధికారుల ద్వారా కార్డుల జారీ, సభ్యుల చేర్పు ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం కోటా కూడా తగినట్లుగానే పెరిగింది. జనవరిలో 1.79 లక్షల టన్నులు గా ఉన్న బియ్యం కోటా, మే నెల నాటికి 1.86 లక్షల టన్నులకు చేరింది. కొత్త లబ్ధిదారుల అవస రాల కోసం అదనంగా 4,431 టన్నుల బియ్యాన్ని అధికారులు సరఫరా చేస్తున్నారు. ఇక, ఇదే సమయంలో పాత కార్డుల్లో కొత్తగా చేర్పులు.. తొలిగింపుల పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. లబ్ది దారుల నుంచి దరఖాస్తుల మేరకు జనవరి నుంచి మే మధ్యలో ప్రభుత్వం 19 లక్షలకు పైగా లబ్ధిదారులను కొత్తగా గుర్తించింది. అయితే సాంకేతిక కారణాల వల్ల 7 లక్షలకు పైగా పేర్లు తొలగించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రుల కార్డుల్లో ఉన్నవాళ్లు వివాహం తర్వాత వేరుగా ఉండటంతో కార్డుల్లో మార్పులు జరిగాయి. చివరికి నికరంగా 12 లక్షల మందికి కొత్తగా రేషన్ అందనుంది. ఇక..ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో ఇంకా మూడు లక్షల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. అధికారులు వాటిని దశలవారీగా పరిశీలించి కొత్తగా చేర్పుల ప్రక్రియ కొనసాగుతోంది.

## తిరుమలలో భక్తుల రద్దీ..
## శ్రీవారి మెట్టు మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్



**అమరావతి,:** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు భారీగా తరలి వస్తున్నారు తిరుమల కొండకు. వీకెండ్ కావడంతో శ్రీనివాసుడి దర్శనం కోసం భక్తులు తరలి రావడంతో ఐదు కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఇక, టోకేన్ లేని భక్తులకు సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతుంది. అయితే, నిన్న శ్రీవారిని 74, 344 మంది భక్తులు దర్శించుకోగా.. 32, 169 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామి హుండీ ఆదాయం 2.5 కోట్ల రూపాయలు వచ్చింది. మరోవైపు, ఆటోవాలాలు, జీపులు, సెక్యూరిటీలకు శ్రీవారి మెట్టు టైమ్ స్లాట్ టోకెన్లు కౌంటర్ వరంగా మారింది. టైమ్ స్లాట్ టిక్కెట్లు తీయిస్తామంటూ భక్తులను శ్రీవారి మెట్టుకు తరలిస్తున్నారు. దీంతో ఆటోలు, జీపులతో శ్రీవారి మెట్టు మార్గం కిక్కిరిసిపోవడంతో వారిమెట్టు మార్గంలో మళ్లీ ట్రాఫిక్ జామ్ అయింది. ఆటోలతో శ్రీనివాస మంగాపురం గ్రామం నిండిపోయింది. ఉదయం 6 గంటలకు గేట్లు తెరుస్తారనగా అర్థరాత్రి 12 గంటల నుంచి ఆటోలు బారులు తీరుతున్నారు. తిరుమలకు చేరుకోకుండానే భక్తులను ఆటో, జీపు, టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది నిలువు దోపిడి చేస్తున్నారు.

# ముందు నుయ్యి.. వెనుక గొయ్యి..




## రైతు గోస...

ముందు నుయ్యి.. వెనుక గొయ్యి.. ఈ సామెత ఇప్పుడు తెలంగాణ రైతుకు సరిగ్గా సరిపోతుంది. నీళ్లు లేని బావికి గిలకలెక్కువ అనే చందాన ప్రభుత్వం వ్యవహరిస్తుండటంతో ధాన్యం పండించిన రైతులు ఇప్పుడు దైన్య స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రస్తుత యాసంగిలో వరి కోతలు దాదాపు పూర్తయ్యాయి. 57 లక్షల ఎకరాల్లో వరి పంట వేయగా 127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తవుతుందని సర్కారు అంచనా వేసింది. ఇందులో అరవై లక్షల టన్నులు మార్కెట్‌కు వస్తుందంటూ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మొత్తం 8,600 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.2,300కి కొనుగోలు చేస్తామంటూ ప్రభుత్వం హామీనిచ్చింది. ఇప్పటికే పదిశాతం పంట దిగుబడి మార్కెట్‌కు వచ్చింది. అయితే అకాల వర్షాల వల్ల ఆయా మార్కెట్లలోని ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల వల్ల దాదాపు రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఈ క్రమంలో ఎకరాకు రూ.పది వేల చొప్పున సర్కారు ప్రకటించింది. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి తోటలు కూడా ఈ వర్షాల వల్ల దెబ్బతిన్నాయి. ఇప్పుడు వాతావరణం మారటంతో మళ్లీ వానలు పడే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల వర్షాలు ఎప్పుడు పడతాయో తెలియక అన్నదాతలు అయోమయంలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. యాసంగిలో పంటలు చేతికొచ్చిన వెంటనే నిర్ణీత సమయంలో ప్రభుత్వం కొనుగోలు చేస్తే ఎంతో మంది రైతులు ఒడ్డున పడేవారు. కానీ పౌరసరఫరాలశాఖ ఆ పని చేయకపోవటం విస్మయం కలిగించే అంశం. ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన ఆ శాఖ చాలా ఆలస్యంగా నిద్రలేచింది. కల్లాల దశలోనే ఆయా కేంద్రాలను ఏర్పాటు చేసి, విస్తృత ప్రచారం కల్పించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా నెల రోజులపాటు తాత్సారం చేసింది. దీంతో ప్రయివేటు మిల్లర్లు, దళారులు రంగంలోకి దిగారు. దీంతో రైతులకు క్వింటాల్ మీద రూ.500 నుంచి రూ.600 వరకు నష్టం వాటిల్లింది. వాస్తవానికి ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తే క్వింటాల్‌కు రూ.2,025 (మొదటి రకానికి) చెల్లించాలి. అదే రెండో రకానికైతే రూ.1,950 పలుకుతోంది. కానీ ప్రభుత్వ సహకారం లేకపోవటం, అకాల వర్షాల భయంతో రైతులు వచ్చినకాడికి చాల్లే అనుకుని మిల్లర్లకు అమ్ముకోవాల్సిన దుస్థితి. ఫలితంగా అతి తక్కువ ధరకు వారు వడ్లను అమ్ముకున్నారు. వాస్తవానికి అన్నదాతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ అందుకు విరుద్ధంగా ప్రస్తుత పరిస్థితి కొనసాగుతోంది. రైతుబంధు (రైతు భరోసా) సకాలంలో ఇవ్వకపోవటం, రుణమాఫీ సరిగ్గా కాకపోవటం, వరికి బోనస్ వెంటనే చెల్లించకపోవటంతో రైతులు సర్కారుపై గుర్రుగా ఉన్నారు. పై పథకాలన్నీ రాష్ట్రం లోని అన్నదాతలందరికీ ఒకే విడతలో, ఒకేసారిగాక దఫదఫాలుగా అమలవుతూ వస్తున్నాయి. దీంతో వారికి ప్రభు త్వం అందిస్తున్న సాయం అనుకున్నంత స్థాయిలో అక్కరకు రావటం లేదు. మరోవైపు విత్తనోత్పత్తి రాష్ట్రంలో విత్తనాల కల్తీ అనేది వ్యవస్థీకృతమైంది. విత్తన వ్యాపారులు నాణ్యతలేని విత్తనాలను యధేచ్ఛగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని నియంత్రించి, నిరోధించాల్సిన ప్రభుత్వం, వ్యవసాయశాఖ చేష్టలుడిగి చూస్తున్నాయి. మార్కెట్ కమిటీలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా విత్తనాలను సరఫరా చేయటం ద్వారా ఈ కల్తీలను అరికట్టవచ్చు. సర్కారుకు ఒక్కపైసా భారం లేని పనిది. అయినా ఈ అంశంపై ప్రభుత్వాధినేతలు దృష్టి సారించకపోవటం శోచనీయం. ఈ క్రమంలో ఇప్పటికైనా అన్నదాతను కడగండ్ల నుంచి గట్టెక్కించేందుకు సత్వర చర్యలు చేపట్టాలి. వ్యవసాయ శాఖకు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చాలినన్ని నిధులు కేటాయించాలి. ముఖ్యంగా అకాల వర్షాలు, వడగండ్ల వానల సమయాల్లో వారిని కడగండ్ల నుంచి గట్టెక్కించాలి. మొన్నటి వానల వల్ల దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు ప్రకటించిన పంట నష్ట పరిహారాన్ని వెంటనే అందించాలి. ఇది ఒక విధానంగా ఉండాలి. అప్పుడే రాష్ట్రంలో సాగు మరింత బాగుపడుతుంది.

# వివాదాల విరాగి.. కలహాల బేహారి



ఆధ్యాత్మికత, వ్యాపారం తరచూ కలిసిపోయే భారతదేశంలో రామ్‌దేవ్ బాబా అనే యోగ గురువు ఈ సమ్మేళనాన్ని అసాధారణంగా కలిపి, నడిపిన వ్యక్తి. పతంజలి బ్రాండ్ ద్వారా ఆయుర్వేద ఉత్పత్తులను హిందూ జాతీయవాదంతో ముడిపెట్టి, కోట్లాది మంది హృదయాలను ఆకర్షించిన వ్యక్తి. ఆయన, ఆధ్యాత్మిక బోధకుడి నుండి వివాదాస్పద వ్యాపారవేత్తగా మారిన ప్రస్థానం విమర్శలకు తావిచ్చింది. ఈ దేశంలో మెజారిటీ ప్రజలను మోసగించాలంటే కాషాయానికి మించిన వేషధారణ మరొకటి లేదు. అందుకే ఈ వ్యాపారవేత్త కాషాయం కట్టి, యోగా బాబా అవతారం ఎత్తి, ఇప్పుడు ఆయుర్వేదం ముసుగులో నాసిరకం ఔషధాలు తయారు చేసి అంతర్జాతీయ వ్యాపారవేత్తగా అవతారం ఎత్తాడు. అనేకసార్లు నకిలీ వస్తువుల జాబితాలలో సంబంధిత సంస్థలు రైడ్స్ చేసి పంతంజలి కల్తీ బాగోతాన్ని శాస్త్రీయంగా ప్రకటించారు. అయినా కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి, ఆర్‌ఎస్ఎస్ రాజకీయ పలుకుబడితో నెట్టుకొస్తున్నారు. తాజాగా, హందర్ద్ లాబొరేటరీస్‌కు చెందిన 'రూహ్ అఫ్జా' దక్షిణాసియా ముస్లిం సమాజాలతో ముడిపడిన ఒక పానీయంపై షర్బత్ జిహాద్ అనే వ్యాఖ్యలతో ఆయన మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఈ ఘటన, కొవిడ్- 19 సమయంలో నిరూపితం కాని ఔషధాలను ప్రచారం చేసిన ఆయన చరిత్రతో కలిసి, నీతిహీన వ్యాపార వ్యూహాలను బహిర్గతం చేస్తుంది. ఆ నాసిరకం ఔషధం కొవిడ్‌ను తగ్గిస్తుంది అని నిరూపితం కాని వ్యాపార ప్రకటనలు కేంద్ర వైద్యశాఖా మంత్రి సమక్షంలో, మరో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో ప్రకటించారు. లక్షలాది కొవిడ్ రోగులు నమ్మి మోసపోయారు. అనేకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. సుప్రీం కోర్టు గతంలో ఇలాంటి ఆధార రహిత తప్పుడు ప్రకటనల ప్రచారం పై రామ్ దేవ్ బాబాను, బాలకృష్ణను కూడా తీవ్రంగా మందలించినప్పటికీ, కోర్టుకు క్షమాపణలుచెప్పి తప్పించుకొనప్పటికీ, రామ్‌దేవ్ బాబా బుద్ధులు, పద్ధతులు మారలేదు. కోర్టులో కూడా యోగిగా (కాషాయ వస్త్రాలు ధరించి) కపట నీతినే అనుసరించారు. ఇలాంటి వేషధారుల ప్రభావం సమాజానికి ఎంతటి హాని కలిగిస్తుందో మాటల్లో చెప్పలేము. రామ్‌దేవ్ విజయం వివాదాల నీడలో పెరిగింది. పతంజలి ఉత్పత్తుల సామర్థ్యాన్ని అతిశయోక్తిలతో చూపించారు. వారి ఉత్పత్తులు సర్వరోగ నివారిణిగా వినియోగదారులను తప్పుదారి పట్టించారు. ఈ వ్యాపార ప్రకటనలపై ఆయన ఇతర ఉత్పత్తుల సంస్థల నుండి విమర్శలను ఎదుర్కొన్నారు. షర్బత్ జిహాద్ వివాదం కేవలం మార్కెటింగ్ లోపం కాదు. ఇది ఒక లోతైన సమస్య లక్షణం. మతాన్ని వ్యాపార లాభం కోసం ఆయుధంగా ఉపయోగించే రామ్‌దేవ్ చర్యలు భారతదేశ సామాజిక సామరస్యాన్ని చెడగొట్టేవిగా ఉంటాయి. ఆధ్యాత్మికత, రాజకీయాలు, వ్యాపారం మధ్య సున్నితమైన గీతలను మసకబార్చేవిగా ఉంటాయి. ప్రభావవంతమైన వ్యక్తుల నియంత్రణా అండదండలు ఉండటంతో గర్వం, నిర్లక్ష్యం, ఎవరూ ఏమీ చేయలేరు అనే ధీమా ఆయన ప్రవర్తనలో దృఢంగా పెరిగింది. సుప్రీం కోర్టు, ఢిల్లీ హైకోర్టు ఆయనను జవాబుదారీగా చేయడానికి చర్యలు తీసుకున్నప్పటికీ, ఇటువంటి చర్యలు సరిపోవు. ప్రకటనల నియంత్రణ, ద్వేషపూరిత ప్రసంగాలపై కఠిన శిక్షలు అవసరం. రామ్‌దేవ్ అనుచరులు కూడా ఆయన బోధనలు, విభజన చర్యల మధ్య వైరుధ్యాన్ని గుర్తించాలి. ఐక్యతను బోధించే గురువు విభజనను రెచ్చగొట్టడం ఆయన స్వంత వారసత్వాన్ని దెబ్బతీస్తుంది. రామ్‌దేవ్ కథ ఒక హెచ్చరిక. యోగ బోధకుడి నుండి వ్యాపార దిగ్గజంగా ఎదిగిన ఆయన భారతీయ సంప్రదాయం పట్ల గౌరవాన్ని ఉపయోగించి సామ్రాజ్యాన్ని నిర్మించారు. కానీ, తప్పుదారి ఆరోగ్య దావాలు, సామాజిక విభజన రాగాల ద్వారా ఆయన విశ్వసనీయతను కోల్పోయారు. రూహ్ అఫ్జా ఘటన కేవలం ఒక పానీయం వివాదం కాదుబీ ఇది నీతి గీతలను దాటిన ఒక వ్యక్తి జవాబుదారీతనం గురించిన ప్రశ్న. భారతదేశం తన సంక్లిష్ట గుర్తింపును నిర్వహిస్తున్న తరుణంలో, సమాజాన్ని ఉద్ధరించే నాయకులు అవసరం. రామ్‌దేవ్, తన కాషాయం ఆకర్షణీయతా ముసుగు ఉన్నప్పటికీ, దాని ప్రభావం జవాబుదారీతనాన్ని అధిగమించినప్పుడు ఏమవుతుందో చెప్పలేం. ఇంకా కోర్టు నుండి తుది తీర్పు రావాల్సి ఉంది.

# మానవత్వం పరిమళించిన వేళ..



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు జరగడం ఇప్పుడు కొత్తేమీ కాదు. కానీ ఈ దాడి కొన్ని అనూహ్య పరిణామాలకు అవకాశం కల్పించింది. ఉగ్రవాదులు ఒక మతం వారిని లక్ష్యంగా చేసుకుని భయాందోళనలు కలిగించడానికి బీభత్సాన్ని సృష్టించారు. హిందువులను, ముస్లింలను వేరు చేసి, అలాగే పురుషులను, మహిళలను వేరు చేసి ఊచకోతకు పాల్పడ్డారు. ఇస్లాంపై నమ్మకం ఉందని కలిమా సంస్మరించమన్నారు. అలా చేసిన వారిని విడిచిపెట్టారు. ఇది పాకిస్థాన్ అండదండలతో లష్కరే ఇ తొయిబా ప్రేరణతో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఉగ్రమూక సాగించిన దాడి. ఇది భారత్‌కు ఒక ప్రమాద హెచ్చరిక. భారతీయులకు భారతీయులే శత్రువులు అయ్యేలా చేయడం, భయం, ద్వేషం పుట్టించి భారత్‌ను వర్గాలుగా విభజించడం, పర్యాటకులకు భయం కలిగించడం ప్రధాన ఉద్దేశాలుగా ఉగ్రతోడేళ్లు తమ మారణకాండ సాగించాయి. కానీ వారు అనుకున్నట్టు పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులకు స్థానికులు ఎవరూ భయపడలేదు. పైగా కులమతాలకు అతీతంగా అంతా ఏకమై బాధితులను ఆదుకున్నారు. వారికి సంఘీభావం ప్రకటించారు. ఉగ్రదాడికి నిరసనగా వ్యాపారాలు, ఇతర సంస్థలు మూతపడ్డాయి. ఇదివరకెన్నడూ లేనంతగా ఉగ్రవాదులను ద్వేషించే పరిస్థితి ఏర్పడింది. మానవత్వం పరిమళించింది. పహల్గాంలోని బైసరన్ వ్యాలీలో ఎక్కడైతే ఉగ్రదాడి జరిగిందో అక్కడ స్థానిక కశ్మీర్ ముస్లింలు గాయపడిన పర్యాటకులను తక్షణం ఆదుకున్నారు. అక్కున చేర్చుకుని వారికి ఆశ్రయం కల్పించారు. గాయపడిన కొందరిని ఎత్తైన కొండలపై నుంచి కిందకు మోసుకెళ్లి వైద్య చికిత్స అందించారు. స్వస్థలాలకు వెళ్లాలనుకునే వారికి రవాణా సౌకర్యం కల్పించారు. 20 ఏళ్ల పోనీగైడ్ సయ్యద్ అదిల్ హుస్సేన్ షా, తన కుటుంబానికి తానే ఆధారం. ఒక పర్యాటకుడిని కాపాడడానికి తాను తెగించి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ధైర్యసాహసాలు ఒక్కటే చాలు విద్వేషపూరిత మృగత్వాన్ని చీల్చి చెండాడడానికి. విద్యావేత్త దేబవిష్ భట్టాచార్య ఉగ్రవాదుల తుపాకీ గురి నుంచి బయటపడ్డారు. ఉగ్రవాదులు ఆదేశించినట్టుగానే కలిమా జపించి ప్రాణాలు దక్కించుకున్నారు. తనను రక్షించిన స్థానికుల ధైర్యసాహసాలను ఆయన పదేపదే ప్రశంసించారు. తమ పోనీ గైడ్ తమను వెతుక్కుంటూ వచ్చి తీసుకెళ్లాడని ఆయన గుర్తు తెచ్చుకున్నారు. ఈ మానవత్వ సహాయ సంఘటనలు వింటుంటే మనల్ని ఆప్యాయత, మానవత్వాలతో కట్టి పడేస్తాయి. భారత దేశంలో జీవిస్తున్న సౌభ్రాతృత్వ మూలాలను తెలియజేస్తాయి. ఏప్రిల్ 23న కశ్మీర్ అంతా బంద్ అయింది. అది భయంతో కాదు. బాధితులకు సంఘీభావం తెలియజేయడానికి. కశ్మీర్‌లోని పొలాలు పంట చేతికి రాకముందే కోతకు గురవుతున్నాయి. ప్రతికూల వాతావరణం వల్ల కాదు. హింసాకాండ మళ్లీ ఎదురవుతుందన్న భయంతోనే అలా చేస్తున్నారు. ఏం జరిగినా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని స్థానికులు ధైర్యంగా చెబుతున్నారు. కానీ కొందరు ముస్లింలపై శత్రుత్వం చూపిస్తున్నారు. ఉగ్రవాదులు ముస్లింలను విడిచిపెట్టి మిగతా మతాల వారిని ఊచకోత కోసారు కాబట్టి ముస్లింలే ఈ హింసాకాండకు ప్రేరేపిస్తున్నారని మతోన్మాదంతో పేట్రేగిపోతున్నారు.మతోన్మాదం అంటే దేశభక్తి కాదు. ఇది ధైర్యం ముసుగులో ఉన్న పిరికితనం. ఈ ఉన్మాదం లోపలి నుంచి మనిషిని బలహీనపరుస్తుంది. దీనికి ఏమాత్రం మొగ్గ చూపినా ఎవరైతే భారత్‌ను ముక్కలు ముక్కలుగా చేయాలనుకుంటున్నారో, ఎవరైతే ప్రపంచ వేదికపై భారత్ తడబాటు చెందాలని ఆకాంక్షిస్తున్నారో అలాంటి తీవ్రవాద, ఉగ్రవాద తోడేళ్ల చేతుల్లోకి పరిస్థితి వెళ్లిపోతుంది. అందుకనే ఈ కష్టసమయంలో అందరం భారతీయులం, ఒకేమాటపై, ఒకే బాటపై ముందుకు సాగి ఉగ్రవాదులను తరిమికొడదాం అన్న దృఢసంకల్పంతో ఐక్యతా భావాన్ని పెంపొందించుకోవాలి. జాతీయ బలం అంటే ఆగ్రహం మాత్రమే కాదు. ఒకదేశం కేవలం సరిహద్దులకే పరిమితం కాదు. న్యాయానికి, కరుణకు, ఐక్యతకు కట్టుబడి ఉంటుందన్న వాస్తవాన్ని పహల్గాం సంఘటన కళ్లముందు సాక్షాత్కరింపచేసింది. అయితే డెహ్రాడూన్ వంటి ప్రాంతాల్లో కశ్మీర్ ముస్లిం విద్యార్థులపై ద్వేషం కక్కుతూ బెదిరింపులు రావడం అత్యంత శోచనీయం. ఆ ప్రాంతం లోని సామాజిక మాధ్యమాలు కూడా ద్వేషం ప్రచారం చేశాయి. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని సంబంధిత బాధ్యులపై కేసులు నమోదు చేశారు. ఇలాంటి ఫిర్యాదులే ఇతర ప్రాంతాల నుంచి కూడా రావడం గమనార్హం. ఇలాంటి సంఘటనలను వ్యతిరేకించకుండా కేవలం మతం కారణంతో కశ్మీర్ ముస్లిం విద్యార్థులను టార్గెట్ చేస్తే ఉగ్రవాదులకు మనకూ తేడా ఏమిటి? అన్న ప్రశ్న కూడా ఎదురవుతోంది. డెహ్రాడూన్‌ను కశ్మీరీ ముస్లిం విద్యార్థులు విడిచిపెట్టకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిస్తూ ఒక వీడియో విడుదలైంది. ఈ విధంగా బెదిరించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులు పెట్టినంత మాత్రాన ఈ ద్వేషభావాలు సమసిపోవు. వారిలో జాతీయ భావం, దేశభక్తి నెలకొనే చర్యలు అవసరం. కేవలం ఒక మత విశ్వాసాన్ని బట్టి ప్రజలను కళంకం చేయడమంటే దేశం మొత్తం మీద కశ్మీరీ ముస్లింలను అవమానించడమే అవుతుంది. ఈ విషయంలో తనిఖీ చేసుకోకపోతే దేశంలో మరింత తీవ్రమైన మత ఉద్రిక్తతకు దారి తీయవచ్చు. అది ఉగ్రవాద కట్టడి చర్యల నుంచి, పాక్ దురాక్రమణ నివారించే యత్నాల నుంచి దృష్టిని మళ్లిస్తుంది. పాకిస్థాన్ మిలిటరీ, పాక్ నాయకత్వం, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తోసహా హిందువులు, ముస్లింలు భిన్నధ్రువాలని ద్విజాతి సిద్ధాంతాన్ని తెరపైకి తెస్తున్నారు. ఈ క్లిష్ట సమయాల్లో దేశ భద్రత కోసం, రక్షణ కోసం మనల్ని ఏకం చేసేది ఏమిటన్నది ఆలోచించాలి.

## ఢిల్లీకి భారీ ఉరుములతో వర్ష సూచన..
# అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**న్యూఢిల్లీ,:** దేశ రాజధాని ఢిల్లీకి మరోసారి కేంద్ర వాతావరణ శాఖ ఉరుములతో కూడిన భారీ వర్ష సూచన చేసింది. శుక్రవారం తెల్లవారుజామున భారీ వర్షం, దుమ్ము తుఫాన్ బీభత్సం సృష్టించింది. 124 సంవత్సరాల తర్వాత అత్యంత భారీ వర్షం శుక్రవారం కురిసినట్లుగా వాతావరణ శాఖ తెలిపింది. ఇక శనివారం కూడా బీభత్సం సృష్టించొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి భారీ వృక్షాలు నేలకొరిగాయి. కార్లు ధ్వంసం అయ్యాయి. ఇక ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ముగ్గురు పిల్లలు మృతిచెందారు. రహదారులు ధ్వంసం అయ్యాయి. వందలాది వాహనాలు దెబ్బతిన్నాయి. ఇక విమానాల రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాదాపు 500 విమానాల సర్వీసులు దెబ్బతిన్నాయి. దేశ రాజధానిలో శుక్రవారం 24 గంటల్లో 77 మి.మీ వర్షపాతం నమోదైనట్లుగా పేర్కొంది. 1901 తర్వాత మే నెలలో రెండో అత్యధిక వర్షపాతం ఇదేనని తెలిపింది. ఇక 2021, మే 20న 119.3 మి.మీ వర్షపాతం నమోదై రికార్డ్ సృష్టించింది. శుక్రవారం ఢిల్లీ వాసులంతా మెట్రో రైల్లోనే ప్రయాణం చేశారు.

# ఆలయంలో తొక్కిసలాట.. ఏడుగురు మృతి
## నిప్పుల గుండం తొక్కుతుండగా తోపులాట..



**న్యూఢిల్లీ,:** గోవాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. శ్రీగావ్‌లోని శ్రీదేవి లయ్‌రయీ ఆలయంలో తొక్కిసలాట జరిగి ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 30 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో జాతర జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఉదయం నిప్పుల గుండం తొక్కే తంతు మొదలు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఇందులో పాల్గొన్నారు. ఒక్కసారిగా భక్త రద్దీ పెరగడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. భక్తులు ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు సాగే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో పాటు చాలా మంది భక్తులు గాయాలపాలయినట్టు తెలుస్తుంది. ఇక స్థానిక భక్తుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది. పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేశారు. గోవాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. శ్రీగావ్‌లోని శ్రీదేవి లయ్‌రయీ ఆలయంలో తొక్కిసలాట జరిగి ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 30 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో జాతర జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఉదయం నిప్పుల గుండం తొక్కే తంతు మొదలు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఇందులో పాల్గొన్నారు. ఒక్కసారిగా భక్త రద్దీ పెరగడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. భక్తులు ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు సాగే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో పాటు చాలా మంది భక్తులు గాయాలపాలయినట్టు తెలుస్తుంది. ఇక స్థానిక భక్తుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది. పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేశారు.

## కాళేశ్వరంపై ఎన్‌డిఎ నివేదిక అధ్యయనానికి ఐదుగురితో కమిటీ



హైదరాబాద్: కాళేశ్వరం ప్రా జెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలపై నే షనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేది క అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు ఉన్నతాధికారులతో కమిటిని ఏర్పాటుచేసింది. ఈమేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధ్యయన కమిటిలో నీటిపారుదలశాఖ ఈఎన్‌సి(జనరల్), ఈఎన్‌సి(ఒఅండ్‌ఎం), రామగుండం చీఫ్ ఇంజినీర్, చీఫ్ ఇంజినీర్ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్, చీఫ్ ఇంజినీర్ క్వాలిటీ కంట్రోల్ ఉన్నారు. కమి టిలోని ఈ ఐదుగురు అధికారులు స్వయంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలను సం దర్శించి నిశితంగా పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. బ్యారేజిల పరిరక్షణ, స్ట్రక్చరల్ ఇంటిగ్రిటిలను ప్రత్యేకంగా పరిశీలించాలని, సమగ్రంగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి అందించాలని స్పష్టం చేసింది.ు

## సింహాచలం దుర్ఘటన
## విచారణలో వెలుగు చూస్తున్న కీలక అంశాలు ఇవే



**అమరావతి,:**సింహాచలం ఆలయంలో చందనోత్సవం నాడు గోడ కూలిన ప్రమాదంలో ఏడుగురు భక్తులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం విచారణ నిమిత్తం ఐఏఎస్ అధికారి సురేశ్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని నియమించగా, ఆ కమిటీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్, దేవాదాయ శాఖ, కాంట్రాక్టర్ ఈ దుర్ఘటనకు బాధ్యులేనని ప్రాథమిక విచారణలో తేలినట్లు తెలుస్తోంది. కింది నుండి పైవరకూ సంబంధిత శాఖల అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు సమాచారం. తప్పును ఒకరిపై మరొకరు తోసుకుంటూ బాధ్యత లేదని తప్పించుకునేలా వాదనలు వినిపిస్తున్నట్లు కమిటీ గుర్తించింది. ప్రధానంగా మొదటి నుంచి ఇప్పటి వరకూ చేసిన ఏ పనికీ సరైన అనుమతులు లేవని విచారణలో వెల్లడైంది. తాత్కాలిక గోడ నిర్మాణం ఎందుకు చేపట్టారు? ఎవరు అనుమతి ఇచ్చారు? ఎవరు పర్యవేక్షించారు? అనే విషయాలకు స్పష్టమైన సమాధానం అధికారులు విచారణ అధికారుల ముందు చెప్పలేకపోయారు. అంతే కాకుండా మూడు అంతస్తులు నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ విషయంలోనూ ఎవరి అనుమతులు లేకుండానే ప్రాథమిక పనులు చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా కనబడుతోంది. ఇంకో విషయం ఏమిటంటే అక్కడ తాత్కాలిక గోడ నిర్మాణాన్ని పర్యవేక్షించిన ఇంజినీరింగ్ అధికారి ఎవరూ లేకపోవడం, ఆమోదం కూడా లేకపోవడంతో పునాదులు లేకుండానే కాంట్రాక్టర్ గోడ నిర్మించుకుంటూ వెళ్లారు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదు. వివిధ శాఖల అధికారులు దాటవేత ధోరణిలో చెప్పిన సమాధానాలు అన్నీ విచారణ కమిటీ నమోదు చేసింది. కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఏఐ మర్యాద.. చాలా కాస్ట్లీ గురూ

**చాట్ జీపీటీలో 'ధన్యవాదాలు', 'దయచేసి' ఖరీదే**
**వీటికి భారీగా అదనపు విద్యుత్**
**సమాధానం కోసం గూగుల్ కంటే**
**10 రెట్లు ఎక్కువ శక్తి**
**విద్యుత్ బిల్లు పది లక్షల డాలర్లు ఎక్కువ**
**జపాన్‌కి సరిపడా విద్యుత్ వినియోగం**
**2,500 స్విమ్మింగ్ పూల్‌లకు సరిపోయే నీరు**
**భారీగా కర్బన ఉద్గారాలు**
**ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్, ఇతర**
**పరిశోధనల్లో వెలుగులోకి**



కృత్రిమ మేధ (ఏఐ).. సాంకేతిక ప్రపంచాన్ని శాసిస్తున్న ఓ సరికొత్త ఆవిష్కరణ. గూగుల్ సెర్చ్ ఇంజన్ మాత్రమే తెలిసిన మనకు అంతకు మించి సమాచారాన్ని క్రోడీకరించి ఇచ్చే అనువైన సాధనం. అందుకే, ఏఐని రోజువారీ వ్యాపకాల్లో అత్యధికంగా వినియోగిస్తున్న వారి సంఖ్య కూడా రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది.

గిబ్లి-శైలి, పోర్ట్రెయిట్ సెల్ఫీలు, గ్రూప్ చిత్రాల రూపకల్పనలో ఏఐని ఎక్కువగా వాడుతున్నారు. ఈ నేపథ్యంలో చాట్ జీపీటీకి సంబంధించి ఎవరూ ఊహించలేని, ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్ . కేవలం రెండు పదాల వినియోగం వల్ల ఏఐ ఖర్చు విపరీతంగా పెరుగుతోందట. ఇప్పుడు ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా ఏఐని వినియోగించేవారిని నివ్వెరపోయేలా చేసింది.

### కృత్రిమ మేధకు కృతజ్ఞతల భారం

ధన్యవాదాలు, దయచేసి అనే పదాలను.. గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు(జీపీయూ)గా పిలిచే ప్రత్యేక చిప్‌లతో నిండిన సర్వర్లను ఉపయోగించి ఏఐ ఉత్పత్తి చేస్తుంది. ప్రజలు చాట్‌జీపీటీకి 'దయచేసి, ధన్యవాదాలు' అని చెప్పడం వల్లే కంపెనీ విద్యుత్ ఖర్చుల కోసం పది మిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తోందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ (ఓపెన్ ఏఐ) సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్ వెల్లడించారు. ఏఐ ద్వారా ఒక ప్రశ్నకు సమాధానం వెదకడానికి గూగుల్ కంటే 10 రెట్లు ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే.. వినియోగదారులతో ఏఐ మర్యాదగా ఉండటానికి రోజుకి 10 మిలియన్ల డాలర్లు ఖర్చవుతుందని ఆయన వివరించారు.

### ఒక దేశానికి సరిపోయే విద్యుత్

కృత్రిమ మేధ, చాట్ జీపీటీ వంటి వ్యవస్థలకు ఎక్కువ విద్యుత్ శక్తిని వినియోగించే భారీ డేటా కేంద్రాలు (సర్వర్లు) అవసరం. వాషింగ్టన్ పోస్ట్ పరిశోధన ప్రకారం ఏఐ ద్వారా 100 పదాల ఇ-మెయిల్‌ను తయారు చేయడానికి వాడే విద్యుత్... గంటకు 14 ఎల్ఈడీ లైట్లు వెలగడానికి వాడేంత విద్యుత్ వినియోగంతో సమానం. అలాంటిది ప్రతిరోజూ ఏఐని మనం లక్షలాది ప్రశ్నలు అడుగుతుంటాం. వాటన్నిటికీ ఏఐకి ఎంత విద్యుత్ అవసరం అవుతుందో ఊహించడమే కష్టం. ప్రస్తుతం ఉన్న డేటా సెంటర్ల విద్యుత్ వినియోగం వాటా ఇప్పటికే ప్రపంచంలోని మొత్తం విద్యుత్ వినియోగంలో 2 శాతంగా ఉంది. ఏఐ మన నిత్య జీవితంలో మరింతగా కలిసిపోయినందున ఇది ఇంకా భారీగా పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆర్థిక సలహాల సైట్ బెస్ట్ బ్రోకర్స్ పరిశోధకులు చాట్‌జీపీటీకి ఏటా సగటున 1.059 బిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరమని కనుగొన్నారు. అంటే విద్యుత్ ఖర్చుల్లో ఏఐ చాట్‌బాట్ కోసం మాత్రమే ఏటా దాదాపు 139.7 మిలియన్ డాలర్లు ఖర్చవుతుంది. ఇది 2026 నాటికి రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. అంటే జపాన్ వంటి దేశం మొత్తం ఇంధన అవసరాలకు సరిపోయేంత విద్యుత్‌ను ఒక్క ఏఐ వాడేస్తోంది.

### కర్బన ఉద్గారాలు.. ఖర్చైపోతున్న నీరు

రివర్‌సైడ్‌లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పరిశోధన ప్రకారం.. ఏఐకి శక్తినిచ్చే సర్వర్‌లను చల్లబరచడానికి అధిక మొత్తంలో నీరు అవసరం. వంద పదాల ఇ-మెయిల్‌కు చాట్‌జీపీటీకి 1,408 మిల్లీలీటర్ల వరకూ నీరు వినియోగం అవుతుంది. మసాచుసెట్స్ విశ్వవిద్యాలయం పరిశోధన ప్రకారం ఒక పెద్ద ఏఐ మోడల్‌ను తయారు చేయడం వల్ల విడుదలయ్యే కార్బన్... ఐదు కార్లు వాటి మొత్తం జీవితకాలంలో విడుదల చేసే కార్బన్ కంటే ఎక్కువ. గూగుల్ కూడా 2019 నుంచి ఉద్గారాలలో 48 శాతం పెరిగినట్లు వెల్లడించింది. ఇదంతా ఎక్కువగా ఏఐ వల్ల జరిగింది. కాబట్టి, ఏఐ అసిస్టెంట్‌కు కృతజ్ఞతలు చెప్పడం మనకు చాలా సాధారణంగా అనిపిస్తున్నప్పటికీ, ప్రతి అదనపు పదం సిస్టమ్ పనిభారాన్ని, పర్యావరణానికి ముప్పుని, సంస్థలకు ఖర్చుని పెంచుతుందని గుర్తించాలనే సలహా ఇప్పుడు టెక్ నిపుణుల నుంచి ఎక్కువగా వినిపిస్తోంది. ఏఐ మర్యాద నేర్పుతోందా?..: 'ఫ్యూచర్' అనే అమెరికాకు చెందిన ఓ పత్రిక తాజా అధ్యయనం ప్రకారం అమెరికాలో ఏఐని ఉపయోగించే 67శాతం వ్యక్తులు చాట్‌బాట్‌తో మర్యాదగా ప్రవర్తిస్తున్నారు. వారిలోని 18 శాతం మంది 'దయచేసి, ధన్యవాదాలు' అని చెబుతున్నారు. మిగిలిన 82శాతం మంది అది ఏఐ అయితే ఏంటీ, సాటి మనిషి అయితే ఏంటి.. ఎవరితోనైనా మర్యాదగా ప్రవర్తించడం మంచిదని తాము ఆ విధంగా ఉన్నామని చెప్పారు. కాగా ఏఐతో మర్యాదగా ఉండటం వల్ల ప్రయోజనాలున్నాయని మైక్రోసాఫ్ట్ డిజైన్ డైరెక్టర్ కుర్టిస్ బీవర్స్ మైక్రోసాఫ్ట్ బ్లాగ్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. మీరు ఏఐతో మర్యాదగా ప్రవర్తిస్తే, అది అదే విధంగా స్పందించే అవకాశం ఉందనేది ఆయన మాటల సారాంశం.

# అరకు అందాలకు గ్రహణం

**బిల్లులు అందక నిలిచిపోయిన పర్యాటక**
**ప్రాంతాల రహదారుల నిర్మాణం**
**సన్‌రైజ్ వ్యూపాయింట్ రోడ్డుతోపాటు మురుగు**
**కాలువలు, రిటైనింగ్ వాల్స్‌కు గ్రహణం**
**600 మీటర్లకు అటవీ అనుమతి లేక ఆగిన**
**రహదారి నిర్మాణ పనులు**
**వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో టూరిస్టు**
**ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట**
**మాడగడ, రణజిల్లెడ రహదారులనిర్మాణానికి**
**రూ. 16 కోట్లు మంజూరు**
**కూటమి ప్రభుత్వంలో నిలిపి వేసిన పనులు**



అల్లూరి జిల్లాకు ప్రాణప్రదమైనది పర్యాటక రంగం. సుందర ప్రకృతి దృశ్యాలతో దేశ విదేశీ టూరిస్టులను ఆకట్టుకునే ప్రదేశాలు మన్యంలో ఉన్నాయి. పర్యాటక ప్రాంతాలను, అక్కడికి వెళ్లే రహదారులను అభివృద్ధి చేస్తేనే కదా.. అవి పర్యాటకులను ఆకట్టుకుంటాయి. ఆ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే.. నిధులు విడుదలైనా పనులు మధ్యలో నిలిపివేస్తే .. ఇక ప్రగతి ఎలా సాధ్యం? అరకులోయ టౌన్: అందాల అరకులోయ ఎన్నో ప్రకృతి దృశ్యాలకు ఆలవాలం. మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్, రణజిల్లెడ వాటర్ ఫాల్స్ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ ప్రాంతాలకు వెళ్లే రహదారుల నిర్మాణానికి, మిగతా అభివృద్ధి పనులకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేసింది. పనులు కొంత వరకు పూర్తయ్యాయి. ప్రస్తుత కూటమి సర్కారు వాటిని నిర్లక్ష్యం చేయడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్‌కు వెళ్లే 3.75 కిలోమీటర్ల రహదారి, మురుగు కాలువలు, రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి మంజూరైన రూ.11 కోట్లతో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ శరవేగంగా పనులు చేసుకొచ్చారు. అయితే చేసిన పనులకు సంబంధించి రూ.1.8 కోట్ల బిల్లును కూటమి ప్రభుత్వం చెల్లించకపోవడంతో ప్రస్తుతం పనులు నిలిపివేశారు.

### అటవీ అనుమతులు లేక 600 మీటర్ల రహదారి నిలిపివేత

విశాఖ-అరకు రూట్‌లో బోసుబెడ గ్రామం నుంచి మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ వరకు రహదారి నిర్మాణం తలపెట్టారు. సన్‌రైజ్ వ్యూపాయింట్ వద్ద వేస్తున్న రహదారిలో 600 మీటర్ల మేర ఫారెస్టు పరిధిలో ఉందని అటవీ శాఖ అభ్యంతరం తెలిపింది. దీంతో రహదారి నిర్మాణానికి ఆటంకం ఏర్పడింది. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే అరకులోయ మండలంలోని మాడగడ, బస్కీ పంచాయతీలతోపాటు, హుకుంపేట మండలం భూర్జ, అనంతగిరి మండలం పైనంపాడు ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుంది. మిషన్ కనెక్ట్‌లో భాగంగా పాడేరుకు చాలా సులువుగా అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే దేశ విదేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి ఈ ప్రాంత అందాలు తిలకించేందుకు వచ్చే పర్యాటకుల కష్టాలు తీరుతాయి. కూటమి ప్రభుత్వం స్పందించి సకాలంలో బిల్లులు చెల్లించి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని గిరిజనులతోపాటు పర్యాటకులు కోరుతున్నారు. అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ రణజిల్లెడ వాటర్ ఫాల్స్ రహదారి పనులుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసింది. అప్పట్లోనే రూ.1.8 కోట్ల బిల్లులు చెల్లించారు. ఆ తరువాత చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం 10 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం మిగిలిపోయింది.

### బస్కీ రోడ్డు పనులు పూర్తి చేయరూ..

అరకులోయ మండలం మాడగడ పంచాయతీ నందివలస జంక్షన్ నుంచి బస్కీ గ్రామం వరకు 11 కిలోమీటర్ల రహదారి మరమ్మతు, సీసీ రోడ్లు నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3 కోట్లు నిధులు మంజూరు చేసింది. రహదారి మెటల్ పరిచి విడిచిపెట్టారు. దీంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. చేసిన పనులకు కేవలం రూ.60 లక్షలు మాత్రమే బిల్లులు చెల్లించారు. మిగతా బిల్లు చెల్లించాల్సి ఉంది. రహదారి త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజనులు కోరుతున్నారు. ప్రముఖ సందర్శిత ప్రాంతాల అభివృద్ధికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పెద్ద పీట వేశారు. మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్‌కు, రణజిల్లెడ వాటర్ ఫాల్స్ వరకు రహదారి నిర్మాణానికి రూ.16 కోట్లు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం పనులు పూర్తి చేసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.

### రోడ్డుపై మెటల్‌తో.. ప్రమాదం

నందివలస-బస్కీ రహదారి నిుర్మాుణ పనులు చేపట్టి అర్ధంతరంగా నిలిపివేశారు. రోడ్డుపై మెటుల్ వేసి విడిచిపెట్టడంతో వాహన చోదుకుులు ప్రమాదాల బారినపడుతున్నాుురు. నందివలస జంక్షన్ నుంచి బస్కీ పంచాయతీ కేంద్రం వరకు రహుదారి మరమ్మతు పనులు, ఇతర పనులు చేపట్టిన కాంట్రాక్టర్ త్వరితగతిన పనుులు పూర్తిచేయాలి. ఇందుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

### బిల్లులు చెల్లిస్తే పనులు ప్రారంభిస్తాం

మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ రహదారి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌కు రూ.1.80 కోట్ల బిల్లులు బకాయి ఉంది. దీంతో పనులు నిలిపివేశారు. సన్‌రైజ్ వ్యూపాయింట్ వద్ద సుమారు 600 మీటర్ల మేర అనుమతులు లేక అటవీ అధికారులు పనులు నిలిపి వేశారు. ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తే పనులు మళ్లీ ప్రారంభిస్తాం.

# అప్పన్న సన్నిధిలో అపచారం!



శ్రీమహావిష్ణువు వరాహ లక్ష్మీ నృసింహస్వామి రూపంలో వెలిశాడని లక్షలాదిమంది భక్తులు విశ్వ సించే సింహాచల క్షేత్రం గురించి తెలియని వారెవరూ లేరు. ఏటా గంధం అమావాస్య తర్వాత వచ్చే అక్షయ తృతీయనాడు ఎంతో వేడుకగా జరిగే చందనోత్సవం సందర్భంగా భక్తజనం పోటెత్తుతారు. భక్తుల విశ్వాసాలతో అంతగా ముడిపడి వుండే ఈ చందనోత్సవ సమయంలో చిన్న దుర్ఘటనైనా చోటుచేసుకున్న ఉదంతం ఆలయ చరిత్రలో లేదు. అలాంటిచోట కళ్లు మూసుకుపోయిన పాలకుల సాక్షిగా అపచారం జరిగిపోయింది. కొత్తగా నిర్మించిన గోడ కూలి బుధవారం వేకువజామున ఏడు గురు భక్తులు మరణించటం అందరినీ కలచివేసింది. అసలు చందనోత్సవంనాడు అడుగడుగునా చోటుచేసుకున్న అరాచకం గమనిస్తేనే ఈ ప్రభుత్వానికి పవిత్రోత్సవాలపై భక్తిశ్రద్ధల మాటఅటుంచి ఏదైనా అనుకోనిది సంభవిస్తుందేమోనన్న భయం కూడా లేదని అందరికీ అర్థమైంది. వీఐపీ టిక్కెట్లు, పాస్‌లు పంచుకోవటానికి పెట్టిన శ్రద్ధలో వెయ్యోవంతైనా భక్తులకు సౌకర్యాల కల్పనలో, వారి భద్రతకు చర్యలు తీసుకోవటంలో లేవు. ప్రమాదాలు చెప్పి రావు. అందుకేముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. అంబులెన్స్‌లు, పారా మెడికల్ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్‌బృందాలు అందుబాటులో ఉంచుతారు. కానీ విషాదం సంభవించిన క్షణాల్లో బాధితులది అరణ్య రోదనే అయింది. ప్రమాదంలో చిక్కుకున్నవారూ, ఇతరులూ ఆర్తనాదాలు చేస్తుండగా అరగంటకు అధికారులు వచ్చారు. ప్రయోజనం ఏముంది? 3.05 గంటలకు ప్రమాదం జరిగితే ఆ తర్వా తెప్పుడో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది అడుగుపెట్టారు. ముందస్తు ఏర్పాట్లుంటే ఆ ఏడుగురూ... లేదా కనీసం వారిలో కొందరైనా ప్రాణాలతో బయటపడేవారు. వెనక్కి తిరిగిచూస్తే ఈ తరహా విషాద ఉదంతాలు ఆయన అధికారం వెలగబెట్టే సమయంలో ఎన్నో జరిగాయని తెలుస్తుంది. 2015లో రాజమహేంద్రవరంలో గోదావరి పుష్కరాల ప్రారంభంనాడే తీవ్ర తొక్కిసలాట జరిగి 29 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవటం ఎవరూ మరిచిపోలేరు. చిన్నపిల్లలూ, వృద్ధులూ తెల్లారుజామున 4 గంటలనుంచి స్నానాల కోసం నిరీక్షిస్తుండగా చంద్ర బాబు సకుటుంబ సమేతంగా ఉదయం 8.30కు స్నానాదికాలు ముగించుకుని నిష్క్రమించేవరకూ ఎవరినీ అనుమతించలేదు. తర్వాత హఠాత్తుగా స్నానఘట్టానికున్న ఏకైక ప్రవేశ ద్వారాన్ని తెరి చారు. తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకొని భక్తులు కన్నుమూశారు. కృష్ణా పుష్కరాల్లో సుందరీకరణ పేరిట వందల ఆలయాలను కూల్చి, వాటిల్లోని విగ్రహాలను చెత్తబండ్లలో తరలించటం కూడా బాబు హయాంలోని ముచ్చటే. మళ్లీ ఈ పదకొండు నెలల కాలంలో వరస విషాద ఉదంతాలు చోటుచేసుకున్నాయి. బాధ్యతాయుత స్థానంలో వున్నానన్న ఇంగితం కూడా లోపించి తిరుమల వేంకటేశుని లడ్డూ కల్తీ జరిగిందంటూ ఆయనే తప్పుడు ప్రచారాన్ని లంకించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ముందస్తు ఏర్పాట్ల వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి తిరుమల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆరుగురు భక్తులు మరణించారు. ఇక టీటీడీ గోశాలలో గోవుల మృతిఉదంతం సాధారణ భక్తుల ఊహకందనిది. అసలు అలాంటిదేమీ లేదని బాబు బుకాయించగా టీటీడీ చైర్మన్, ఈవోలు మృతిచెందిన గోవుల సంఖ్య గురించి తోచిన అంకెలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. దశాబ్దాలుగా హైందవ ధర్మానికీ, దాతృత్వానికీ ప్రతీకగా వున్న కాశీ నాయన ఆశ్రమాన్ని ఈ ప్రభుత్వమే స్వహస్తాలతో నేలమట్టం చేసింది. పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మం క్షేత్రంలో ఇటీవల తాబేళ్లు చనిపోవటం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది. ఏమైంది ఈ సర్కారుకు? పగలూ, ప్రతీకారాలూ తీర్చుకోవటానికి పదకొండు నెలల సమయం చాల్లేదా? పాలనపై దృష్టి పెట్టేదెప్పుడు? అసలు చందనోత్సవం వంటి ముఖ్య ఘట్టం కోసం ప్రభుత్వపరంగా చేసిందేమిటి? ఇందుకోసం నియమించిన కమిటీలో మంత్రులకు లోటులేదు. అయిదుగురున్నారు. హైలెవెల్ కమిటీ అన్నారు. అందులో ఒక్కరంటే ఒక్కరికి కొత్తగా కట్టిన గోడ ఎలా వుంటుందో తెలియదు. ఎలాంటిచోట నిర్మించారో, దేంతో నిర్మించారో, నిర్మించి ఎన్నాళ్ల యిందో అంతకన్నా తెలియదు. చందనోత్సవంనాడు వాన పడటం అక్కడ రివాజని కూడా తెలిసి వుండదు. కొండధారలు, ఆకాశగంగ, మాడవీధుల్లో పడిన వర్షమంతా ఇప్పుడు ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలోని మెట్లపై నుంచి కిందకు పోతుందని తెలిసే గతంలోనే రిటైనింగ్ వాల్ నిర్మించారు. కానీ పునర్నిర్మాణం పేరిట పాత గోడను తొలగించి అత్యంత నాసిరకంగా నిర్మించిన పర్యవసానంగా ఘోరం జరిగిపోయింది. ఒకరిద్దరు పెద్దలతోపాటు బంగారు భవిష్యత్తుగల యువభక్తులు కూడా తప్పించుకునే మార్గం దొరక్క సజీవసమాధి అయ్యారు. కూలిన గోడ వెనకున్న గూడుపుఠాణీ కథే వేరు. సొంత మీడియా సైతం దాచలేని కంతలు అందులో ఎన్నెన్నో! మంత్రులు దీనికి బాధ్యత వహించాలి. కానీ, వర్షం మీదా, చిన్న ఉద్యోగుల మీదా దీనిని నెట్టివేసే ప్రయత్నం జరుగుతోంది. తీరి కూర్చుని ఇలాంటి వరస విషాద ఉదంతాలకు కారణమవుతున్న సర్కారుకు ఒక్కరోజైనా అధికారంలో కొనసాగే నైతికార్హత వుందా? లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిని, మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొని రెండ్రోజులైనా గడవకముందే ఆర్భాటంగా అమరావతి పునఃశంకుస్థాపన కార్యక్రమం జరిపారు. కానీ మరణించిన భక్తులస్మృతిలో ఒక్క నిమిషం మౌనం పాటించాలన్న స్పృహ, కనీసం నివాళులర్పించాలన్న ఇంగితం ఒక్కరికీ లేకపోయింది. ఇదే అసలైన విషాదం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com